LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,216 | పేజీలు -12 | గురువారం -04 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్టాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



## విశాఖ ఫార్మా, వ్యవసాయ ఎగుమతిదారులకు ప్రత్యేక రుణాలు అందించాలి

## లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన బ్యాంక్ యాజమాన్యం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రభుత్వ నియంత్రణలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ సంస్థ స్బేర్‌బ్యాంక్‌తో కీలక చర్చలు జరిపారు. మాస్కోలో స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్‌తో భేటీ అయిన లోకేష్, భారత్‌లో బ్యాంకింగ్, టెక్నాలజీ, స్మార్ట్ సిటీ రంగాలలో సహకారానికి సంబంధించి పలు ముఖ్యమైన ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... స్బేర్‌బ్యాంక్ అభివృద్ధి చేసిన 'గిగాచాట్ ఎల్ఎల్ఎం'ను భారత బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు విస్తరించాలని మిగతా 2 లో

# సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

## తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు



ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం

పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్: తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే మిగతా 2 లో

## రష్యా-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కీలక రక్షణ ఒప్పందం..

## పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పులు!

మాస్కోలో జరిగిన సదస్సులో ఇరు దేశాల మధ్య ఒప్పందం




ఆఫ్ఘనిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే అవకాశం

భారత్‌కు సానుకూల పరిణామంగా మారుతుందంటున్న విశ్లేషకులు



## తెలంగాణకు వర్ష సూచన..

## 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

- తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష సూచన
- 18 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- రేపటి లోగా కేరళ, తమిళనాడును తాకనున్న నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి మిగతా 2 లో

# రూ.60 వేల కోట్ల భూములు స్వాధీనం

## రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి
- రైతులు కొన్నింటికే పరిమితం కావద్దు.. అన్ని రకాల పంటలు సాగుచేయాలి
- యాసంగి ధాన్యం సేకరణలో రాష్ట్ర వాటా 60% కావడం గర్వకారణం
- త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు



హైదరాబాద్: 'రాష్ట్రంలో ప్రజలు రాచరిక ఆలోచనలు, నియంతృత్వ పోకడలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆదరాభిమానాలు చూపడం మాకు ఎనలేని శక్తిని ఇచ్చిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మేం పాలకులుగా కాకుండా సేవకులుగా బాధ్యత నిర్వర్తిస్తున్నాం. క్యూర్ ఏరియాలో ప్రభుత్వ భూములు, చెరువుల్లో కబ్జాలను తొలగించడం ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా భూములను హైడ్రా స్వాదీనం చేసుకుంది. మెట్రో రైలు కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చాం. ఫేజ్--1 కింద మూసీ ప్రక్షాళన ప్రారంభించాం. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని మిగతా 2 లో




## తెలంగాణ ఎన్నారైలకు అలర్ట్

## ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి!

- తెలంగాణ ఎన్నారైలు ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్ జతచేయాలి
- తెలంగాణలో జూన్ 15 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ
- మొబైల్ నంబర్ లింక్ లేకుంటే ఆన్‌లైన్ నమోదుకు అనర్హులు
- ఈసీఐ పోర్టల్‌లో ఫారం 8 ద్వారా వివరాలు మార్చుకునే అవకాశం
- ఓటర్ ఐడీ, ఆధార్ కార్డులో పేరు ఒకేలా ఉండటం తప్పనిసరి




## ఆరోగ్యమే అసలైన సంపద..

## జీవనశైలి మార్చుకోవాలి

అమరావతిని గ్లోబల్ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటన

గుంటూరులో లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ వివరాలు వెల్లడి

గత ప్రభుత్వంలో నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని విమర్శ

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రజలకు సూచన

అమరావతి: రాజధాని అమరావతిని భవిష్యత్తులో ప్రపంచస్థాయి ఆరోగ్య కేంద్రంగా (గ్లోబల్ హెల్త్ హబ్) తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గతంలో హైదరాబాద్‌లో హెల్త్ టూరిజాన్ని ప్రోత్సహించిన మిగతా 2 లో

## ఇరాన్‌తో చర్చలు ఆగలేదు: ట్రంప్ స్పష్టత

ఇరాన్‌తో చర్చలు ఆగిపోయాయన్న వార్తలను ఖండించిన ట్రంప్




నిరంతరాయంగా చర్చలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

ఇటీవల రోజుల్లో కూడా సంభాషణలు జరిగాయన్న అమెరికా అధ్యక్షుడు

అణు కార్యక్రమం, హార్ముజ్ జలసంధి వంటి అంశాలపై చర్చలు

# తెలంగాణపై నా నిబద్ధత ఈనాటిది కాదు: పవన్

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు బహిరంగంగా మద్దతు తెలిపా

- 2009లో ప్రజారాజ్యం పార్టీ యువరాజ్యం విభాగానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు.. ఉస్మానియా విద్యార్థి నేతలు, గద్దర్‌తో కలిసి తెలంగాణ సామాజిక న్యాయసభలో పాల్గొన్నా
- నాటి తన నిర్ణయమే తెలంగాణ పట్ల తనకున్న అచంచల నిబద్ధతకు నిదర్శనం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనపై తన నిబద్ధత ఈ మధ్యే మొదలైంది కాదని జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ యువరాజ్యం విభాగానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు.. మిగతా 2 లో

## తెలంగాణ నాలుగు కోట్ల మంది జాగీర్

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు

# కేటీఆర్ కౌంటర్

తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరని వ్యాఖ్య

పవన్ ఎక్కడైనా పోటీ చేసుకోవచ్చన్న కేటీఆర్

కానీ, సెక్రటేరియట్‌లో పెత్తనం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు.



హైదరాబాద్: తెలంగాణ ఇక్కడున్న నాలుగు కోట్ల మంది భూమి పుత్రుల జాగీరని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మిగతా 2 లో

## కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం




మీ కొత్త బాధ్యతను సమర్థంగా నిర్వహించండి"

బెంగళూరు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ బెంగళూరులోని లోక్ భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించారు. మరో 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## నెహ్రూ రికార్డు బద్దలు.. సుదీర్ఘకాలం పాలించిన ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర!

జూన్ 10 నాటికి ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకోనున్న మోదీ

4,398 రోజుల పాటు పాలించిన నేతగా ఇప్పటి వరకు నెహ్రూ పేరిట రికార్డు

4,077 రోజులు అధికారంలో ఉన్న ఇందిరా గాంధీ

అత్యధిక కాలం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా ఇప్పటికే మోదీ పేరిట రికార్డు




ఢిల్లీ: భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అందుకోనున్నారు. దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానిగా మిగతా 2 లో

## రష్యా-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కీలక రక్షణ ఒప్పందం..

# పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పులు!

ఢిల్లీ: అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో రష్యా తన మొట్టమొదటి అధికారిక సైనిక-సాంకేతిక సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మాస్కోలో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సులో ఆఫ్ఘన్ రక్షణ మంత్రి మహ్మద్ యాకూబ్, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా తాలిబాన్లకు ఆయుధాల సరఫరా, సైనిక సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, శిక్షణ, సంయుక్త ప్రాజెక్టులు చేపట్టే అవకాశం ఉంది. గతంలో తాలిబాన్లను వ్యతిరేకించిన రష్యా, 2025లో తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా నిలిచింది. ఇప్పుడు ఏకంగా వ్యూహాత్మక భద్రతా భాగస్వామిగా మారడం గమనార్హం. మాస్కోపై జరిగిన 'క్రాకస్ సిటీ హాల్' దాడి తర్వాత ఐసిస్-కె ఉగ్రవాద సంస్థను అణచివేయడం రష్యాకు అత్యంత కీలకంగా మారింది. అలాగే, 2021లో అమెరికా నిష్క్రమణ తర్వాత ఏర్పడిన శూన్యతను భర్తీ చేస్తూ మధ్య ఆసియాలో తన పట్టును నిలుపుకోవాలని రష్యా భావిస్తోంది. ఈ రక్షణ ఒప్పందం పాకిస్థాన్‌కు తీవ్ర కలవరాన్ని కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో సరిహద్దు ఘర్షణలు, టీటీపీ (తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ఆశ్రయం కల్పిస్తోందనే పాక్ ఆరోపణల వల్ల తాలిబాన్-పాక్ సంబంధాలు క్షీణించాయి. ఇప్పుడు తాలిబాన్లకు రష్యా ఆయుధాలు అందిస్తే అది ఇస్లామాబాద్‌కు ప్రత్యక్ష భద్రతా సవాలుగా మారుతుంది. ఇది భారత్‌కు సానుకూల పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు చైనా ఇప్పటికే అఫ్ఘనిస్థాన్‌లోని లిథియం, రాగి వంటి ఖనిజ వనరులపై కన్నేసి తాలిబాన్లతో సంబంధాలను బలపరుచుకుంటోంది. ఈ రష్యా-తాలిబాన్ ఒప్పందం దక్షిణ, మధ్య ఆసియాలో అధికార సమీకరణాలను పూర్తిగా మార్చబోతోంది.

## ఇరాన్‌తో చర్చలు ఆగలేదు: ట్రంప్ స్పష్టత

ఢిల్లీ: ఇరాన్‌తో చర్చలు నిలిచిపోయాయంటూ వస్తున్న వార్తలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఇవి తప్పుడు ప్రచారాలని కొట్టిపారేశారు. ఇరు దేశాల మధ్య సంప్రదింపులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, ఇటీవలి రోజుల్లో కూడా అవి చురుగ్గా జరిగాయని స్పష్టం చేశారు. చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందన్న వాదనలు "తప్పుడు, నిరాధారమైనవి" అని ట్రంప్ అభివర్ణించారు. జూన్ 2వ తేదీన కూడా చర్చలు జరిగాయని తెలిపారు. "గత నాలుగు రోజులు, మూడు రోజులు, నిన్న, ఈరోజు... ఇలా ప్రతిరోజూ మా మధ్య చర్చలు జరుగుతూనే ఉన్నాయి," అని ఆయన తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. చర్చల్లో పురోగతి ఉన్నప్పటికీ, తుది ఒప్పందంపై అనిశ్చితి కొనసాగుతోందని ఆయన అంగీకరించారు. 2025లో అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలు, హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ శాంతి చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కార్యకలాపాల వంటి అంశాలపై అసంతృప్తితో చర్చలు ఆగిపోయాయని ఇరాన్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇరాన్ అణు కార్యక్రమం, ఆంక్షల ఉపసంహరణ, హోర్ముజ్ జలసంధిని నౌకా రవాణాకు పూర్తిగా తెరవడం వంటివి ఈ చర్చల్లో కీలక అంశాలుగా ఉన్నాయి. గతంలో చర్చించడానికి ఇష్టపడని అణు అంశాలపై కూడా ఇరాన్ సుముఖత చూపిస్తోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. అయితే, ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదురుతుందన్న గ్యారెంటీ లేదని ఆయన హెచ్చరించారు.

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం

ఢిల్లీ: ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## తెలంగాణకు వర్ష సూచన..

# 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు. ఈ భారీ వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాల సూచన ఉన్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి

అమరావతి: 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

# కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర కూడా ఉన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎంగా పరమేశ్వర ప్రమాణ స్వీకారం చేశారు. డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి ముందు పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. డీకే శివకుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తదితరులు హాజరయ్యారు.

### ప్రమాణ స్వీకారం చేసినవారు

డీకే శివకుమార్ , జీ పరమేశ్వర్, కె హెచ్ మునియప్ప, కె జె జార్జ్, ఎం బీ పాటిల్, రామలింగ రెడ్డి, సతీశ్ జరకిహోళి, కృష్ణ బైరెగౌడ, ప్రియాంక్ ఖర్గే,యూటీ ఖాదర్, ఈశ్వర్ ఖండ్రే,యతీంద్ర సిద్ధరామయ్య, బైరతి సురేశ్, శరణ ప్రకాశ్ పాటిల్, లోక్ భవన్‌లో ప్రమాణ స్వీకారం నేపథ్యంలో డీకే శివకుమార్ నివాసం బయట భద్రతను కట్టుదిట్టం చేశారు. శివకుమార్‌ను అభినందిస్తూ నగరమంతా అభిమానులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పుకున్న సిద్ధరామయ్యకు శివకుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందే కాంగ్రెస్‌లో కీలక బాధ్యత లభించింది. ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న డీకే శివకుమార్ తన తల్లి గౌరమ్మను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, కర్ణాటకలో దీర్ఘకాలంగా సాగిన పోరు తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో 2023 మేలో అధికారంలోకి వచ్చింది.

### సోనియా గాంధీ సందేశం

డీకే శివకుమార్‌కు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. "అందరినీ కలుపుకుని ముందుకు సాగండి. మీరు కర్ణాటకకు విజయవంతంగా నాయకత్వం వహిస్తారనే సంపూర్ణ విశ్వాసం నాకు ఉంది. మీ కొత్త బాధ్యతను సమర్థంగా నిర్వహించండి" అని ఆమె చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖులు డీకే శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.60 వేల కోట్ల భూములు స్వాధీనం

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు ప్రారంభిస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రూ.లక్ష కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే రూ.60 వేల కోట్ల రుణాలను పంపిణీ చేశాం. రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. కొత్తగా ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు 8 వేల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం..'అని ముఖ్యమంత్రి తెలిపారు.

13 నెలల్లోనే 1.2 లక్షల ఇళ్లు.. 'రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని గతేడాది ఫిబ్రవరిలో ప్రారంభించి 13 నెలల్లోనే లక్షా 20 వేల ఇళ్లను పూర్తి చేశాం. సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం. రెండో విడతగా క్యూర్ పరిధిలో లక్ష, మిగిలిన ప్రాంతాల్లో 2.5 లక్షలు కలిపి మొత్తం 3.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లనూ రెండో విడతలో పూర్తి చేయాలని నిర్ణయించాం. 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి 3.38 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. స్కిల్డ్ వర్కర్లకు 25.9 శాతం, అన్ స్కిల్డ్ వర్కర్లకు 34.95 శాతం కనీస వేతనాలు పెంచాం. తెలంగాణ పోరాట యోధులను గుర్తించడానికి కమిటీని నియమించాం. త్వరలో ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు చేయనున్నాం. రాష్ట్రాన్ని 2034 నాటికి ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ -- 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించాం. 'తెలంగాణ భూమి నైసర్గిక స్వరూపం అన్ని రకాల పంటలు పండించడానికి అనుకూల క్షేత్రం. రైతులు కొన్ని పంటలకే పరిమితం కాకుండా అన్ని రకాల పంటలు, కూరగాయలు, పండ్లు పండించి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలి..'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోనే కాదు.. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన స్వప్నమని చెప్పారు. '2025--26లో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. రెండున్నరేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.82,840 కోట్లు ఖర్చు చేశాం. యాసంగిలో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.11,903 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దేశంలో యాసంగిలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60% కావడం గర్వకారణం. యాసంగిలో 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగుతో రైతులు చరిత్ర సృష్టించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..'అని సీఎం చెప్పారు.

## విశాఖ ఫార్మా, వ్యవసాయ ఎగుమతిదారులకు

# ప్రత్యేక రుణాలు అందించాలి

మొదటి పేజి తరువాయి

భారత బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు విస్తరించాలని కోరారు. పాశ్చాత్య ప్లాట్‌ఫారమ్‌లకు ఇది ఒక సురక్షితమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, దేశంలోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) నెట్‌వర్క్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు, స్బేర్‌బ్యాంక్ యొక్క అత్యాధునిక వాయిస్ రికగ్నిషన్, బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఇంటిగ్రేట్ చేయడానికి సాంకేతిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా మున్సిపల్ కార్యకలాపాలను మెరుగుపరచడానికి స్బేర్‌బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్ వంటి డిజిటల్ పరిష్కారాలను అందించాలని లోకేష్ సూచించారు. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజనీర్లను వేగంగా తీర్చిదిద్దేందుకు స్బేర్‌బ్యాంక్ యొక్క ప్రత్యేక శిక్షణా విధానమైన 'స్కూల్ 21' కోడింగ్ అకాడమీలను భారత్‌లోని ప్రధాన విద్యా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలోని ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం రూపాయి-రూబుల్ వాణిజ్యానికి అనుమతులు ఇవ్వడంతో పాటు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అల్బర్ట్ యెఫిమోవ్ సానుకూలంగా స్పందించారు. భారత్‌లో తమ కార్యకలాపాలను వివరిస్తూ, న్యూఢిల్లీలోని కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్య ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. బెంగళూరులోని తమ ఐటీ హబ్, రూపాయి-రూబుల్ వాణిజ్య లావాదేవీలకు సమన్వయ కేంద్రంగా పనిచేస్తోందని చెప్పారు. న్యూఢిల్లీ, ముంబైలోని తమ శాఖలు వ్యూహాత్మక వాణిజ్య కారిడార్లలో మౌలిక సదుపాయాల పెట్టుబడులకు గేట్‌వేలుగా ఉన్నాయని వివరించారు. మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని యెఫిమోవ్ హామీ ఇచ్చారు. మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న స్బేర్‌బ్యాంక్, రిటైల్ బ్యాంకింగ్‌తో పాటు క్లౌడ్ సేవలు, కృత్రిమ మేధ (ఏఐ) రంగాల్లో విస్తరించిన భారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రిటైల్, 35 లక్షల కార్పొరేట్ ఖాతాదారులను కలిగి ఉన్న ఈ బ్యాంకు, 12,000 శాఖలతో ప్రతిరోజూ 8 కోట్ల మంది డిజిటల్ వినియోగదారులకు సేవలందిస్తోంది.

## ఆరోగ్యమే అసలైన సంపద..

# జీవనశైలి మార్చుకోవాలి

మొదటి పేజి తరువాయి

గతంలో హైదరాబాద్‌లో హెల్త్ టూరిజాన్ని ప్రోత్సహించిన విధంగానే రాబోయే రోజుల్లో ప్రపంచ నలుమూలల నుంచి రోగులు అమరావతికి వచ్చి చికిత్స పొందే పరిస్థితిని కల్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుంటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గుంటూరులో 600 పడకలతో, 32 విభాగాలతో అత్యాధునిక వసతులతో లలితా ఆసుపత్రిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా, దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా ఆధునిక ఎమ్ఆర్ఐ స్కాన్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. "ఒక బ్రాండ్‌కు విలువలు, ప్రజల్లో విశ్వసనీయత తోడైతే దానికి తిరుగుండదు. దశాబ్దాలుగా వైద్య రంగంలో ఉన్న లలితా గ్రూప్ అందుకు నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని సమూలంగా మారుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొచ్చాం. దీని ద్వారా ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు నిర్వహిస్తాం. వ్యాధి రాకముందే గుర్తించడం (ప్రిడిక్టివ్), రాకుండా నివారించడం (ప్రివెంటివ్), వచ్చాక నయం చేయడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో పనిచేస్తాం. ఇంటి వద్దకే వచ్చి 42 రకాల వైద్య పరీక్షలు చేస్తాం" అని వివరించారు. రాష్ట్రంలో 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'ని అమలు చేసి, ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, ఆరోగ్యకరమైన పౌరులే సంపన్న దేశాన్ని నిర్మిస్తారని చంద్రబాబు అన్నారు. మంచి ఆహారం, వ్యాయామం, యోగా, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. "మన వంటిల్లే మన ఫార్మసీ. మనం తినే ఆహారమే మనకు రక్ష. కానీ ఈ రోజుల్లో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకాల వాడకం పెరిగిపోయింది," అని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని ఆసుపత్రులు కట్టినా, ప్రజల జీవనశైలిలో మార్పు రానంత వరకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం కాదని హితవు పలికారు.

# తెలంగాణ నాలుగు కోట్ల మంది జాగీర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అయితే, ఇక్కడికి ఎవరైనా రావొచ్చని స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వస్తే అడ్డుకుంటామని ఎవరూ చెప్పలేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌లో సభ పెడతానంటే ఎలా? అని ప్రశ్నించారు. "తెలంగాణ మీ అయ్య జాగీరా?" అంటూ మంగళవారం పవన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదం అన్న పవన్ వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుబట్టారు. మద్రాస్ నుంచి వేర్పాటు కోసం ఆత్మబలిదానం చేసిన పొట్టి శ్రీరాములుది కూడా ప్రాంతీయవాదమేనా అని ప్రశ్నించారు. తెలంగాణకు వస్తున్న అనేక పరిశ్రమలను ప్రధాని మోదీ తన స్వరాష్ట్రం గుజరాత్‌కు తరలించుకుపోతున్నారని కేటీఆర్ ఈ సందర్భంగా ఆరోపించారు. "జాతీయవాదం ముసుగులో మోదీ చేస్తున్న ఆర్థిక ప్రాంతీయవాదాన్ని ఏమంటారు?" అని ప్రశ్నించారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని కేటీఆర్ అన్నారు. అలాగే ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉందని తెలిపారు. జనసేన కొత్తగా పోటీ చేసేదేముందని.. 2018, 2023లో జనసేన తెలంగాణలో పోటీ చేయలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదన్న పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. అదే వ్యక్తి మళ్లీ తెలంగాణకు వ్యతిరేకం కాదంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు 'ఓజీ' కేసీఆర్ అని.. ఇంకెవ్వరూ అవసరం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని కేటీఆర్ అన్నారు. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతామని వ్యాఖ్యానించారు. సినీ నటుడిగా, కళాకారుడిగా అభిమానిస్తాం. కానీ, సెక్రటేరియట్‌లోకి వచ్చి పెత్తనం చేస్తామంటే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## తెలంగాణ ఎన్నారైలకు అలర్ట్ ఓటర్ ఐడీకి

# మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి!

హైదరాబాద్ : హైదరాబాద్ సహా తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) తమ ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా లింక్ చేసుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. జూన్ 15 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) నేపథ్యంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. మొబైల్ నంబర్ లింక్ లేకపోతే, ఎన్నారైలు ఆన్‌లైన్‌లో తమ వివరాలను సమర్పించడం సాధ్యం కాదని, ఓటర్ల జాబితాలో చేరడంలో ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు తెలిపారు. ఎన్నారైలు తమ మొబైల్ నంబర్‌ను లింక్ చేయడానికి ఈసీఐ అధికారిక పోర్టల్ జశీవతీం.వఏఱ.స్రశీజ.ఱఅ ను సందర్శించాలి. అక్కడ ఫారం 8 (ప్రస్తుత ఓటర్ల జాబితాలో వివరాల సవరణ)ను పూర్తి చేయాలి. మొబైల్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఓటర్ ఐడీ కార్డులో ఉన్న పేరు, ఆధార్ కార్డులో ఉన్న పేరు ఒకేలా ఉండటం తప్పనిసరి అని, ఫారం సమర్పించేటప్పుడు ఆధార్ అథెంటికేషన్ అవసరమని అధికారులు నొక్కిచెప్పారు. తెలంగాణలో జరగనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీని ప్రకారం, జూన్ 15 నుంచి 24 వరకు ఓటర్ల జాబితా రూపకల్పన, జూన్ 25 నుంచి జూలై 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుంది. అభ్యంతరాలను ఆగస్టు 30 వరకు స్వీకరించి, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ, తమ ఓటు హక్కును కాపాడుకోవాలనుకునే ప్రవాస భారతీయులకు ఈ ప్రక్రియ చాలా కీలకం. నిర్ణీత గడువులోగా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవడం ద్వారా వారు తమ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములుగా కొనసాగవచ్చు.

## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## నెహ్రూ రికార్డు బద్దలు.. సుదీర్ఘకాలం

# పాలించిన ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర!

ఢిల్లీ: భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అందుకోనున్నారు. దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానిగా జూన్ 10న ఆయన సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న దశాబ్దాల నాటి రికార్డును మోదీ అధిగమించనున్నారు. 2014 మే 26న తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ.. జూన్ 10 నాటికి వరుసగా 4,399 రోజుల పాలనను పూర్తి చేసుకోనున్నారు. దేశంలో మొదటి సాధారణ ఎన్నికల తర్వాత 1952 మే 13న నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1964 మే 27న మరణించే వరకు వరుసగా 4,398 రోజుల పాటు ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును మోదీ దాటనున్నారు. అంతకుముందు 2025 జులై 25న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరిట ఉన్న 4,077 రోజుల నిరంతరాయ పాలన రికార్డును మోదీ దాటేశారు. నెహ్రూ కాలంతో పోలిస్తే ప్రస్తుతం దేశ జనాభా, ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. తొలి సాధారణ ఎన్నికల సమయంలో దేశ జనాభా 34 కోట్లుగా ఉండగా ఓటర్లు 17 కోట్లు మాత్రమే. మోదీ ప్రధాని అయ్యే నాటికి జనాభా 131 కోట్లకు చేరి ప్రస్తుతం 146 కోట్లు దాటింది. అలాగే 1952 ఎన్నికల్లో కేవలం 53 పార్టీలు పోటీ చేయగా.. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి పోటీ చేసిన పార్టీల సంఖ్య ఏకంగా 744కు చేరింది. నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఏకైక ప్రధానిగా మోదీ నిలిచారు. కాంగ్రెసేతర ప్రధానిగా వరుసగా రెండుసార్లు పూర్తి మెజారిటీ సాధించిన రికార్డు కూడా ఆయనదే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా కలిపి అత్యధిక కాలం (8,930 రోజులకు పైగా) అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా ఇప్పటికే మోదీ రికార్డు సృష్టించారు.

## గొడ్డలి పార్టీకి విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు

అమరావతి: ప్రత్యర్థి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప మరేమీ చేతకాదని, వారిని గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయలేని వారిని ప్రజలే బహిష్కరించాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న విమర్శలపై చంద్రబాబు స్పందిస్తూ, "డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి టీడీపీ ఒక బ్రాండ్. అధికారంలోకి రాగానే తొలి సంతకంతో పారదర్శకంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాపై కనీస అవగాహన లేకుండా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కేటగిరీలు నిర్ణయించి ఉద్యోగాలు ఇచ్చాం" అని వివరించారు. కొందరు తమ పేటీఎం బ్యాచ్‌ల ద్వారా ప్రభుత్వంపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏ అంశంపైనైనా మాట్లాడే ముందు అధ్యయనం చేయాలని హితవు పలికారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం రూ.10 కోట్లు కేటాయిస్తే దానిపైనా విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏ నిర్మాణాత్మక నిర్ణయం తీసుకున్నా బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన జరిగి 12 ఏళ్లు గడిచిపోయిందని, ఈ సమయంలో ప్రజలకు ఎవరు మంచి చేశారో అందరికీ తెలుసని చంద్రబాబు అన్నారు. అనవసర వివాదాలు సృష్టించడం మానుకుని, ప్రజలకు మేలు చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడాలని ఆయన సూచించారు.

## తెలంగాణపై నా నిబద్ధత ఈనాటిది కాదు: పవన్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనపై తన నిబద్ధత ఈ మధ్యే మొదలైంది కాదని జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ యువరాజ్యం విభాగానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు.. ఉస్మానియా విద్యార్థి నేతలు, గద్దర్‌తో కలిసి తెలంగాణ సామాజిక న్యాయసభలో పాల్గొన్నానని తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. వైఎస్ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న సమయంలో.. తాను తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు బహిరంగంగా మద్దతు తెలిపానన్నారు. 'సామాజిక తెలంగాణ' కోసం గట్టిగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. నాటి తన నిర్ణయమే తెలంగాణ పట్ల తనకున్న అచంచల నిబద్ధతకు నిదర్శనమని స్పష్టం చేశారు.

## వాట్సప్ కాల్స్ రికార్డ్ అవాస్తవం..

# సోషల్‌మీడియా పోస్ట్‌పై సజ్జనర్

హైదరాబాద్: వాట్సప్ కాల్స్ రికార్డ్ అవుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని హైదరాబాద్ సీపీ సజ్జనర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో విస్తృతంగా సర్క్యులేట్ అవుతున్న ఈ సందేశం పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలా చేస్తున్నారని తెలిపారు. బాధ్యతగల పౌరులుగా ఇటువంటి ఫేక్ వార్తలను నమ్మొద్దని, ఎవరికీ షేర్ చేయొద్దని సూచించారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు అప్రమత్తం చేశామని, అయినా కొందరు ఉద్దేశపూర్వకంగా దీన్ని షేర్ చేస్తున్నారని మండిపడ్డారు.

పోస్ట్‌లో ఏముందంటే?

వాట్సప్, ఇతర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిఘా పెట్టనుందని ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లుకొడుతోంది. 'ఇటీవల పరిణామాల దృష్ట్యా రేపటి నుంచి వాట్సప్, ఫోన్ కాల్ నియమాలు అమల్లోకి రానున్నాయి' అనేది ఆ పోస్ట్ సారాంశం. అన్ని కాల్స్ రికార్డు చేస్తారని, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విటర్, ఇతర అన్ని సామాజిక మాధ్యమాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆ పోస్టులో ఉంది. పలు సందర్భాల్లో ఇదే తరహా సందేశాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ వచ్చాయి. అందువల్ల ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## మేలో రికార్డు స్థాయిలో

# 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం

తిరుమల: ఈ ఏడాది మే నెలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు తితిదే వెల్లడించింది. 2024 మే నెలలో 1.01 కోట్లు, 2025 మే నెలలో 1.10 కోట్ల లడ్డూలను విక్రయించగా.. ఈసారి సంఖ్య మరింత పెరిగింది. రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేసింది. లడ్డూల తయారీకి తితిదే రోజువారీగా 68 టన్నుల ముడి పదార్థాలను వినియోగిస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల సమ్మేళనంగా నిలిచే శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతోంది.

## పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపదను పెంచుటకు మొక్కలు నాటాలి...

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 3: (అంబటి స్వామి ప్రతినిధి) ప్రజలందరికీ మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించి, రాష్ట్రంలో 33 శాతం అటవీ సంపదను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెప్పారు . బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సైక్లింగ్ కార్యక్రమానికి వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మెఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానికులతో కలిసి ఎకో పార్కులో ఐదు కిలోమీటర్ల మేర సైక్లింగ్, వాకింగ్ కార్యక్రమంలో పాల్గొని సైకిల్ తొక్కి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించి, రాష్ట్రంలో 33 శాతం అటవీ సంపదను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంద న్నారు. మానవాళి మనుగడకు చెట్లే ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అడవుల విస్తీర్ణాన్ని ఇంకా పెంచేందుకు చర్యలు చేపట్టబోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి అడవుల పెంపకం పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ సందర్శించి అటవీ శాఖ పరిధిలో చెక్ డాం లు, కుంటాలను పరిశీలన చేయడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా అదేవిధంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఎకో పార్కులో సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం పై ప్రజలలో అవగాహన కల్పించి, జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే, కలెక్టర్ కు చిత్ర ప్రదర్శన ద్వారా అటవీశాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆశిష్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, డిపిఆర్ఓ సీతారాం, డి వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్నీ ప్రారంభించిన ......

...శాసనసభ్యులు భూక్య మురళీ నాయక్.



లోకల్ గైడ్ ప్రతినిధి :మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండలం పరిధిలోని రామన్నగూడెం లో ప్రజల ఆరోగ్యం వారి సౌకర్యార్థల కోసం నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్నీ ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్



మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలోని నెల్లికుదురు మండలం పరిధిలోని రామన్నగూడెం లో ప్రజలు ఎవరు కూడా అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదని మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నటువంటి మారుమూల గ్రామం రామన్న గూడెం గ్రామ ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ దృష్టికి ఇక్కడి ప్రజల సమస్యను తీసుకెళ్ళి సుమారు 16 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించి నేడు నిర్మాణం పూర్తి చేసుకుని గ్రామ ప్రజలకు అంకితమివ్వడం ఆనందంగా ఉందని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామని అన్నారు....అంతేకాకుండా ఇక్కడ ప్రజలను వైద్యులు ఇబ్బందులు పెట్టకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు....ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా వైద్యశాఖ అధికారి రవి రాథోడ్,మరియు జిల్లా మండలాల వైద్యశాఖ అధికారులు,మండల శాఖ అధికారులు,గాచీవీ లు,ఆశావర్కర్ లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల పార్టీ నాయకులు,నెల్లికుదురు మండల సర్పంచులు,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు....

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు భూక్య మురళీ నాయక్ ......



లోకల్ గైడ్ ప్రతినిధి:మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండలం పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధి దారులు 1.కొర్రిశెట్టి సావిత్ర వెంకన్న2.పల్లె రాధిక గౌస్ లకు చెందిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబాబాద్ నియోజకవర్గంలో సుమారు నాలుగు వేల ఐదు వందల మందికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరిగిందని అందులో భాగంగా నెల్లికుదురు మండలం పరిధిలోని రామన్నగూడెం లో 23 మంది నిరుపేదలు అయిన బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరిగిందని అందులో దాదాపుగా అన్ని ఇందిరమ్మ ఇళ్లు కూడా స్లాబ్ పూర్తి అయ్యాయని మన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళు నిర్మాణం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్మాణం పూర్తి చేసుకున్న 2 ఇందిరమ్మ ఇళ్లు నేడు ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని మిగతా వాటిని కూడా అతి త్వరలోనే ప్రారంభం చేసుకుందామని మళ్ళీ రెండవ విడతలో మరికొందరు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్డు ఏర్పడ్డాక పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిపక్ష నాయకులకు రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా తెలియజేశారు....ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖ అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు,రామన్నగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని మోడల్గా తీర్చిదిద్దుతా. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ ,సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద కళ్యాణమండపము, వాటర్ ట్యాంకు కట్టించడం జరిగిందని, 50 కోట్ల రూపాయల కేంద్ర రహదారుల నిధులతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారిని నిర్మించనున్నామని, టెండర్ పూర్తయిందని రేపటినుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే ధర్వేశిపురం ప్రాంతంలో ఒక పెద్ద ఇండస్ట్రీని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. 239 కోట్ల రూపాయలతో ధర్వేశిపురం మీదుగా గుర్రంపోడు- కొండమల్లేపల్లి- దేవరకొండ- డిండి వరకు హ్యాం రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మంగళవారం ఆయన ధర్వేశిపురం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ ధర్వేశిపురం ను మోడల్ గా తీర్చిదిద్దడంలో భాగంగా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని ధర్వేశిపురానికి తీసుకురానట్లు తెలిపారు. ఎక్కడైనా రహదారులు బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో 1300 కోట్ల రూపాయలతో 480 రోడ్లను డబుల్ రోడ్లు చేసేందుకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ధర్వేశిపురం, కనగల్ మండలం లో ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏఎమ్మార్పీ కాలువల లైనింగ్ చేపట్టడం జరిగిందని ,రానున్న 2 ఏళ్లలో ఎస్ఎల్ బిసీ సొరంగం పూర్తయితే రెండు పంటలు పండుతాయని చెప్పారు. నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా 900 కోట్ల రూపాయలతో పట్టణం చుట్టూ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని, నల్గొండ పట్టణంలో తాగునీటి ట్యాంకులతో పాటు, విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను అత్యంత అద్భుతంగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్లు, సిసి రోడ్లతో పాటు, డ్రైన్లు ఇవ్వనుందని ఇవన్నీ పూర్తయితే గ్రామాల రూపు రేఖలు మారుతాయని మంత్రి తెలిపారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సిహెచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇదివరకే ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, తక్కిన 5 కోట్లతో పనులు చేపడతామని ,రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని పూర్తిగా పునర్నిర్మించడం జరుగుతుందని, ధర్వేశిపురం లో అంగన్వాడీ కేంద్రాన్ని ,అలాగే పాఠశాలకు వెళ్లే రహదారిని మంజూరు చేయాలని మంత్రితో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, దేవాదాయశాఖ అధికారులు మంత్రికి పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,డీఎస్పి శివరాం రెడ్డి, ఎండోమెంట్ అధికారులు, కనగల్ తహసిల్దార్ పద్మ, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఈవో తదితరులు మంత్రి వెంట ఉన్నారు. కాగా ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## నకిలి విత్తనాలు సరఫరాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. --- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ...



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 3 : (అంబటిస్వామి ప్రతినిధి). వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో నకిలీ విత్తనాల సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాలకు సంబంధించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారని, కాబట్టి నకిలీ విత్తనాల విషయంలో టాస్క్ ఫోర్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడైనా రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే అటువంటి వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ రైతులు వరి ధాన్యం వేయడానికి మాత్రమే మొగ్గు చూపినట్లయితే, కేవలం సన్న రకం వరి ధాన్యాన్ని మాత్రమే వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. అలా కాకుండా దొడ్డు రకం వరి ధాన్యం వేయకుండా చూడాలని సూచించారు. మరోవైపు కొన్ని మండలాల్లో దాన్ 75(ణూచీ 75) రకం వరి ధాన్యాన్ని రైతులు వేస్తున్నారని, ఈ రకం ధాన్యాన్ని వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ రకం వరిని ఎవరు కొనుగోలు చేయడం లేదని కాబట్టి రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా వారికి దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఇక యూరియాకు సంబంధించి పక్కదారి పట్టకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. గత సీజన్లలో అత్యధిక మొత్తంలో యూరియా తీసుకున్న వారిని గుర్తించి వారు యూరియా దేనికోసం వినియోగిస్తున్నారు అనే అంశంపై తనిఖీ చేయాలన్నారు. వారు నిజంగా పంట కోసమే తీసుకుంటున్నారా లేదా పక్కదారి పట్టిస్తున్నారా అనే అంశంపై ఆరా తీయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారులు, తహసిల్దార్లు, ఎస్సైలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధికి గీతం పెద్దపీట

-అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో విద్యార్థులకు స్పష్టమైన కెరీర్ మార్గదర్శనం




పఠాన్ చేరు, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విద్యార్థులకు స్పష్టత, దిశానిర్దేశం కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ కీలక కార్యక్రమాన్ని ప్రారంభించింది. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ, మార్గదర్శనం, వృత్తిపరమైన సలహాల (టీ.ఎం.సీ.జీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ సమగ్ర కెరీర్ మార్గ సూచీల శ్రేణిని విద్యార్థుల కు అందుబాటులోకి తీసుకువచ్చారు. నేటి విద్యార్థులకు అనేక ఆశయాలు ఉన్నప్పటికీ, వేగంగా మారుతున్న సాంకేతిక రంగాలలో సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీ.ఎం.సీ.జీ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రాథమిక స్థాయి అభ్యాసం నుంచి పరిశ్రమకు సిద్ధమయ్యే వరకు విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేసే విధంగా నిర్మాణాత్మక అభ్యాస మార్గాలను రూపొందించారు. కృత్రిమ మేధ (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్‌చెయిన్, వీఎల్ఎస్ఐ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాలలో కెరీర్‌ను ఎలా ప్రారంభించాలి, ఏ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి అనే అంశాలపై ఈ మార్గ సూచీలు విద్యార్థులకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తాయి. సాంకేతికేతర రంగాలకు సంబంధించిన మరిన్ని మార్గ సూచీలు కూడా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ..సాంకేతిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగేందుకు ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఏమి నేర్చుకోవాలి, ఎప్పుడు నేర్చుకోవాలి, ప్రాథమిక భావనల నుంచి పరిశ్రమకు సిద్ధమైన నిపుణులుగా ఎలా ఎదగాలి అనే అంశాలను అర్థం చేసుకునేలా ఈ మార్గ సూచీలను రూపొందించాం. కొత్తగా ఏదైనా రంగాన్ని అన్వేషించే విద్యార్థులకు, అలాగే తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచు కోవాలనుకునే వారికి ఇవి విలువైన వనరులుగా నిలుస్తాయి అని ఆమె వివరించారు. పరిశ్రమ పోకడలు, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా ఈ మార్గ సూచీలను నిరంతరం నవీకరించే సజీవ పత్రాలుగా రూపొందించినట్లు తెలిపారు. వీటి అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపకులు తమ సూచనలు అందించాలని కోరారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి దిశగా చురుకైన చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తూ, ప్రారంభించడానికి ఉత్తమ సమయం నిన్న, రెండవ ఉత్తమ సమయం ఇప్పుడే అనే సందేశాన్ని గీతం అందిస్తోంది. ఆచరణాత్మక మార్గదర్శనం, మెంటార్‌షిప్, క్రమబద్ధమైన కెరీర్ అభివృద్ధి వనరుల ద్వారా భవిష్యత్తుకు సిద్ధమైన నిపుణులను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది. "అన్వేషించండి..నేర్చుకోండి.. నిర్మించండి..ఎదగండి" అనే సందేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని గీతం ముందుకు తీసుకెళ్తోంది.

## "వన్ వార్డ్ ఎవరీ డే"తో సమస్యలపై క్షేత్రస్థాయి దృష్టి

-పూడూర్, కిస్తాపూర్ వార్డులో అభివృద్ధి అవసరాలపై కమిషనర్ సమీక్ష

-అత్యవసర పనులను దశలవారీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసిన..కమిషనర్ సృజన



సైబరాబాద్, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) చేపట్టిన "వన్ వార్డ్ ఎవరీ డే" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్‌లోని పూడూర్, కిస్తాపూర్ వార్డును సందర్శించి క్షేత్రస్థాయిలో పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సామాజిక వర్గాలతో సమావేశమై వారి సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు. ప్రజలు ప్రధానంగా రహదారులు, తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల, చెరువుల పరిరక్షణ, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పూడూర్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు ఆర్ అండ్ బీ రహదారుల విస్తరణ చేపట్టాలని కోరారు. అన్ని నివాస ప్రాంతాలకు నిరంతరాయ తాగునీటి సరఫరా అందించాలని, మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్‌టీపీలు) ఏర్పాటు చేయాలని, అదనపు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎర్రం చెరువు, మోతులకుంట చెరువుల కట్టలను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రజలు ప్రస్తావించిన అంశాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అత్యవసర పనులను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.."వన్ వార్డ్ ఎవరీ డే" కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై స్థానిక సమస్యలను గుర్తించి వేగవంతమైన పరిష్కార చర్యలు చేపట్టడం లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు.

## సమాజ సేవే ధ్యేయంగా సాగుతున్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర

-జనసేవ, జర్నలిజంలో విశిష్ట సేవలందిస్తున్న నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..జర్నలిస్ట్ కృష్ణ



శేరిలింగంపల్లి, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు, స్వచ్ఛ తెలంగాణ సీఈఓ, ఎడిటర్, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కార్డు సభ్యులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర జన్మదిన సందర్భంగా జర్నలిస్ట్ కృష్ణ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కృష్ణ మాట్లాడుతూ..సమాజ సేవే లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర సామాజిక సేవా రంగంలోనూ, జర్నలిజం రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సగర సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో విజయాలు సాధించాలని, సమాజ సేవలో, జర్నలిజం రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం మరింత బలోపేతమై, సామాజిక అభ్యున్నతి కోసం విశేష సేవలు అందించాలని కోరుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగించాలని అభిలషించారు. "సమాజ సేవే మా లక్ష్యం..ప్రజల కోసం మా ప్రాణం.." అనే నినాదంతో ముందుకు సాగుతున్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు జర్నలిస్ట్ కృష్ణ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు, గౌరవాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ధన్యవాదాలు

-నియోజకవర్గంలో బెల్ట్ షాపుల అక్రమ మద్యం నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి..బద్దం కొండల్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాదాపూర్ డివిజన్ లో గల గోకుల్ ప్లాట్స్ కాలనీలో బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతూ అర్ధరాత్రి స్వయంగా తనిఖీలు నిర్వహించి నిర్వాహకులను పట్టించి పోలీసులకు అప్పగించిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి బద్దం కొండల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళల ఫిర్యాదుపై వెంటనే స్పందించి బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అక్రమ మద్యం విక్రయాలకు సహకరిస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సివిల్ పోలీసు అధికారులు ఎవరైనా ఉంటే వారిపైనా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపుల వల్ల మహిళలు, యువత, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రజల ఆరోగ్యం, సమాజ శాంతి భద్రతల దృష్ట్యా అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేపట్టిన ఈ చర్యలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని బద్దం కొండల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆదివాసీ గూడెలలో ఇందిరమ్మ ఇండ్ల వెలుగులు

-గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ ప్రీతం



శేరిలింగంపల్లి, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆదివాసీ, గిరిజన కుటుంబాల జీవితాలలో కొత్త వెలుగులు నిండుతున్నాయని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం పేదల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని వారు తెలిపారు. కొలాం గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లను అందజేయడం ద్వారా ప్రభుత్వం సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి లక్ష్యాలను కార్యరూపం దాల్చుతోందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గుడిసెలలో నివసిస్తున్న గిరిజన, పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. తెలంగాణలో గుడిసెలు లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలు, గిరిజనులు, దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## నిబద్ధతకు ప్రతిరూపం.. ప్రజాసేవకు చిరునామా..హరీశ్ రావు

-జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్..కొమిరి శెట్టి సాయిబాబా



హైదరాబాద్, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాజకీయాలలో నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన జనహృదయ నేత, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, టి.హరిష్ రావు జన్మదినం సందర్భంగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ..హరీశ్ రావు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్న నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి దశలోనూ ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, ప్రతి వర్గం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడిగా హరీశ్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్ర పురోగతికి ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీస్సులతో హరీశ్ రావు మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరీశ్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యాలు ఆయనకు కలగాలని కోరుతూ సాయిబాబా శుభాభినందనలు తెలిపారు.

## తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా శశికళ యాదవ రెడ్డి నియామకం అభినందనీయం

-శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి రెడ్డి సంఘం నాయకులు



సైబరాబాద్, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ శశికళ యాదవ రెడ్డిని శేరిలింగంపల్లి రెడ్డి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. మహిళల సంక్షేమం, సాధికారత, హక్కుల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో మహిళా కమిషన్ సభ్యురాలిగా శశికళ యాదవ రెడ్డి నియామకం సముచిత నిర్ణయమని నాయకులు పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమెకు ఈ బాధ్యతలు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి రెడ్డి సంఘం నాయకులు ఎం. రఘునందన్ రెడ్డి, బి.సత్యనారాయణ రెడ్డి, బద్దం కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం శశికళ యాదవ రెడ్డి మరింత సమర్థవంతంగా సేవలందిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం కీలక పాత్ర పోషిస్తారని ఆకాంక్షించారు. అనంతరం శశికళ యాదవ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు, సామాజిక కార్యకర్తలు, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు...ప్రభుత్వ పాఠశాలలే ముద్దు బడిబాట ప్రతిజ్ఞ చేయించిన సర్పంచ్ నాగిరెడ్డి



నారాయణపేట జూన్ 3:ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అని నారాయణపేట మండ లం సింగారం సర్పంచ్ కే.నాగిరెడ్డి జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. బుధ వారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం సింగారం పర్యటించారు.. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి ఉప సర్పంచ్ లక్ష్మణ్ గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామసభలో మాట్లాడుతూ విద్యార్థులను తప్పకుండా ప్రతి తల్లిదం డ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపాలని,పిల్లలు చదివితే ఎంతో ఉన్నత స్థానానికి ఎదుగుతారని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో విశాలమైనటువంటి గదులు అన్ని వసతులు తో ఉన్నా యని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులు, పాలు రాగిజావ, రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనము, ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ప్రభుత్వ పాఠశాలలో అందిస్తారన్నారు. నేడు ప్రైవే ట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉంటాయని ప్రతి తల్లిదండ్రు లు తప్పకుండా తమ పిల్లల ను పంపి ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభలో సర్పంచ్ నాగిరెడ్డి బడిబాట ప్రతిజ్ఞను విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భారతి మాట్లాడుతూ మా పాఠ శాలలో శిక్షణ పొందిన టువంటి ఉపాధ్యాయులు ఉన్నారని,ఈ పాఠశాలలో రోబెటిక్ శిక్షణ సైన్స్ ల్యాబ్ కరాటే ప్రతి విద్యార్థి పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.మీ పిల్లలు మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మప్ప,సింగారం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జయప్రకాష్ నాయక్, ఉపాధ్యాయులు భీమప్ప,దత్తాత్రేయ, భాస్కర్, సాయప్ప,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్ ,మధుసూదన్ ,భాను ప్రకాష్ ,లక్ష్మణ్ ,నరసింహ, నర్సింలు ,రఘురాంరెడ్డి, నిర్మల,శశిరేఖ,శ్రీదేవి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

### శిక్షణ పొందిన బెల్ట్ లు ప్రధానం చేసిన రాష్ట్ర బిజెపి నేత నామాజీ



నారాయణపేట జూన్ 3:ప్రతి ఒక్కరికి కరాటే ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. బుధ వారంకేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ లు సర్టిఫి కెట్స్ పంపిణీ చేశారు.ముందుగా బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రవంతి,భావేష్, నాయుడు.యం.అఖిల్. శివ శంకర్. అభిరామ్. లావణ్య. రిత్విక్.అర్జున్.లకు బ్లాక్ బెల్ట్ లు సర్టిఫికెట్ లను అందిం చారు. అనంతరం నామాజీ మాట్లాడుతు మాట్లాడుతూ విద్యార్థులందరూ కన్న తల్లిదండ్రుల పట్ల గౌరవంతో ఉండాలని. గురువులను పూజించాలని. సమాజం పట్ల ఎంతో బాధ్యతతో మెలగాలని సమాజంలో ఒకరికొకరు స్నేహభావంతో నడుచుకోవాలని సూచించా రు..మాస్టర్ అశోక్ కు మీ కరాటే అకాడమీ నుండి మంది విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇచ్చి సమాజానికి అందించాలనిఅన్నారు.ఇప్పుడు చదువు నేర్చుకుంటు న్న విద్యార్థులదరు ప్రతి ఒక్కరు విధిగా ప్రతి రోజు యోగ,రన్నింగ్, కసరత్తులు చేయాలని ఈ ఆధునిక కాలంలో ముఖ్యంగా మహిళ లకు కరాటేలో శిక్షణ తప్ప కుండా పొందాలని అప్పుడే మీరందరూ ఆపద సమయంలో మిమ్మల్ని మీరు రక్షించుకునే వారు అవు తారని.అన్నారు.క్రమ శిక్షణ కలిగిన విద్యార్థులు రేపటి భావిభారత పౌరులుగా మెలుగుతారు అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి. రవి కుమార్ గౌడ్, మాస్టర్ అను రాధ, షి టీమ్ పోలీస్ అధి కారి బాల్ రాజు. రాకేష్ మాస్టర్. పేరెంట్ అశోక్, విద్యార్థులు,నర్సింహా.అమూల్య.ముకుందా.హరిప్రియ.రాకేష్.ఆనంద్.బృందా.అభిలాష్.మహేశ్వరి.సాత్విక్.తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ మేస్త్రీలడిమాండ్లకు మాస్ లైన్ మద్దతు




నారాయణపేట జూన్ 3:నారాయణపేట జిల్లా కేంద్రంలో సెంట్రింగ్ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎం. కాళేశ్వర్, కె. కాశీనాథ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి సెంట్రింగ్ మేస్త్రీల సంఘం అధ్యక్షులు డి. బాబు అధ్య క్షత వహించారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లా డుతూ, నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రింగ్ మేస్త్రీలు, కార్మికు లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిర్మాణ సామగ్రి ధరలు, జీవన వ్యయం రోజు రోజుకూ పెరుగుతున్నప్పటికీ కార్మికుల కూలి రేట్లు అందు కు అనుగుణంగా పెరగక పోవడం వల్ల వారి కుటుం బాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నాయని అన్నారు.సెంట్రింగ్ మేస్త్రీల సంఘం ప్రకటించిన కొత్త రేట్లను నిర్మాణ యజమా నులు, కాంట్రాక్టర్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు తగిన గౌర వం, న్యాయమైన వేతనం కల్పించాల్సిన బాధ్యత యజమానులపై ఉందన్నా రు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్చలు జరిపి పరిష్కరిం చాలని కోరారు.కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న ఈ సమ్మె న్యాయమైనదని, వారి డిమాండ్లు నెరవేరే వరకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ అండగా నిలు స్తుందని తెలిపారు. కార్మికుల ఐక్యత ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ మేస్త్రీల సంఘం అధ్యక్షులు డి బాబు, ఉపా ధ్యక్షులు కే లక్ష్మణ్ , గౌరవ అధ్యక్షులు దండు ఉషణ్ణ, కార్యదర్శి బండి నరసింహ, కోశాధికారి నరేష్ , కార్యదర్శి కే లక్ష్మణ్ , గౌరవ ఉపాధ్య క్షులు మల్లప్ప తో పాటు సభ్యులు, సెంట్రింగ్ మేస్త్రీ లు,నిర్మాణ రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మడివాల కృష్ణ మద్దతు తెలిపారు

## హాఫీజ్‌పేట్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

-ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని నాయకుల ఆకాంక్ష



శేరిలింగంపల్లి, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాజీ మంత్రి, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్ రావు జన్మదినోత్సవం సందర్భంగా హాఫీజ్‌పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామకృష్ణ గౌడ్, తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం హరీష్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. అలాగే ప్రజాసేవలో హరీష్ రావు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కురుమ మాదాసి సంఘం నాయకులను సన్మానించిన గావినోళ్ల



నారాయణపేట జూన్ 3: నారాయణపేట జిల్లా కురుమ మాదాసి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటన్న, ప్రధాన కార్యదర్శి గడ్డం తిప్పన్న,ఉట్కూర్ ఆశప్ప,ఉట్కూరు మాదాసి కురువ మాదారి కురువ అధ్యక్షులు లింగప్ప,మాలే వెంకటేష్ రజక సంఘం శ్రీనివాసులు,కొల్లూరు మల్లప్ప ,ఉట్కూరు రాములన్నలను బుధవారం నారాయణపేట జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ఘనంగా సన్మానిం చారు.కవిత అక్క ఆధ్వర్యం లో కలిసి ముందుకు పోవాల అని, మదాసి కురుమల హక్కుల కోసం పోరాటం చెయ్యాలనీ సూచించారు.

# వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు’



(లోకల్ గైడ్’ ఖమ్మం’) ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి..... రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసాప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలిపంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవుఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మలఖమ్మం,వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్-



అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు.పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.రామగుండం ఎరువుల కర్మాగారం తరచూ ఉత్పత్తి నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.ఖమ్మం జిల్లా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు.జిల్లాలో అనేకసార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న పంటలు, తోటలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన
## నేపథ్యంలో వట్టెం రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన






లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన వట్టెం వెంకటేశ్వర రిజర్వాయర్ పంప్‌హౌస్‌ను సందర్శించనున్న నేపథ్యంలో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి లు సంయుక్తంగా ఏర్పాట్లను పరిశీలించారు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని కుమ్మెర గ్రామ సమీపంలో ఉన్న వట్టెం వెంకటేశ్వర రిజర్వాయర్, పంప్‌హౌస్ ప్రాంతాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 5 న సందర్శించనున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని ఎల్లూరు రిజర్వాయర్,హెడ్ రెగ్యులేటర్,నార్లాపూర్ రిజర్వాయర్ ,డెలివరీ సిస్టర్న్స్,ఎం జి కె ఎల్ ఐ లిఫ్ట్ -1 పంప్ హౌస్ పరిశీలించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా నార్లాపూర్ రిజర్వాయర్ , హెడ్ రెగ్యులేటరీ, ప్యాకేజ్ 3 కెనాల్ పనులు, ఏదుల రిజర్వాయర్ పంప్ హౌస్ పనులను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మెర చేరుకుంటారు. వట్టెం రిజర్వాయర్ కి సంబంధించి ప్యాకేజీ 8 ,9, 10,11 పనులను తనిఖీ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై కుమ్మెర గెస్ట్ హౌస్ వద్ద సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ప్రమాణాలు, వాహనాల పార్కింగ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ,ఎస్ పి తో పాటు సి ఎం భద్రతా అధికారులు పలు సూచనలు చేశారు అనంతరం వట్టెం రిజర్వాయర్ పంప్‌హౌస్ వద్ద నిర్వహించిన సమీక్ష సమావేశంలో సి ఎం పర్యటనకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి ప్రయాణ మార్గాలు, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ తరపున పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నట్లు పేర్కొన్నారు. వాహనాల తనిఖీలు, ప్రవేశ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి కూడా భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాజోలి మండల కేంద్రంలో
## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు



ఆలంపూర్ నియోజకవర్గంలో రాజోలి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు బుధవారం లాంఛనంగా ప్రారంభిస్తూ, అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు.క్వింటాలుకు ?3,699 మద్దతు ధర ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులు కష్టపడి పండించిన జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం క్వింటాలుకు ?3,699 మద్దతు ధరను ప్రకటించింది. మార్కెట్‌లో ఉన్న అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధర రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు,కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగడానికి రైతులు కింది మార్గదర్శకాలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారూ,రైతు సమగ్ర సమాచార సర్వే (=ూ్ాశీత్ఖ్రీ)లో నమోదైన రైతులు మాత్రమే తమ పంటను విక్రయించేందుకు అర్హులు.ఒక్కో రైతుకు ఎకరాకు గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే పంటను సేకరిస్తారు. కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే జొన్నలు నాణ్యంగా ఉండాలని, ప్రభుత్వం సూచించిన తేమ శాతం మరియు తాలు లేకుండా చూసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులు తమ పంటను విక్రయించేందుకు వచ్చేటప్పుడు, కింది పత్రాల జిరాక్స్ కాపీలను పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా పుస్తకం (డబ్బులు నేరుగా ఖాతాలో జమ అయ్యేందుకు) తప్పనిసరి ,ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పేట జిల్లా దశ మార్చే సీఎం పర్యటన
## విజయవంతం చేయాలి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట జూన్ 3:ఉమ్మడి పాలమూరు జిల్లాలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన జిల్లా ప్రజల దశ దిశ ను మార్చివేస్తుందనీ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ గ్రౌండ్లో సీఎం పర్యటనపై మంత్రి అధికారు లతో సమీక్షించారు.ఈ సంద ర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రేపు మధ్యాన్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్లో మక్తల్ లో బీసీ వెల్ఫేర్ స్కూల్ మైదాన ప్రాంగణానికి చేరుకున్న అనంతరం మక్తల్ -నారా యణపేట -కొడంగల్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.కృష్ణా, భీమా నదులపై బ్రిడ్జి కం బారేజ్ లను నిర్మించాలని గత కొన్ని రోజుల నుండి కర్ణా టక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు తో పలు దఫాలుగా చర్చించడం జరిగిందని మంత్రి వెల్లడిం చారు.ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉంది కాబట్టి కొత్తగా కట్టబో యే ప్రాజెక్ట్ లకు ప్రయోజన కరంగా ఉంటుందని స్పష్టం చేశారు.అటు కర్ణాటక రాష్ట్రంలో అడుగడుగునా బ్రిడ్జి కం బారేజ్ లు ఉన్నా యని, ఇక్కడ మన రాష్ట్రం లో కూడా సాగు,తాగు నీటి అవసరాల కోసం బారేజ్ లు కట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బ్యారేజీలు కట్టుకోవడం ద్వారా వర్షాకా లంలో వృధాగా పోతున్న వందల టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చని మంత్రి తెలిపారు.గత పాలకులు బ్యారేజీల నిర్మాణాన్ని పట్టిం చుకోలేదన్నారు. ఇప్పుడు ఇక్కడి ప్రాంత రైతాంగాన్ని, ప్రజలను దృష్టిలో ఉంచుకొని సాగు, తాగు నీటికి శాశ్వతం పరిష్కారం దిశగా రేపు ముఖ్యమంత్రి ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్ట్ లపై ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.మక్తల్ ప్రాంతం లో కృష్ణా, భీమా నదులపై నిర్మించతలపెట్టిన ప్రతిపా దిత బ్రిడ్జి కం బారేజ్ లకు ఇరు రాష్ట్రల ముఖ్యమం త్రులు ఒప్పుకున్నారని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ను కలుపుతూ గూడ బల్లూర్ నుండి తంగిడి మీదుగా హైవే లను కలుపుతూ భీమా నది పై వంతెనను నిర్మిస్తే ఇరు రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరిగి ప్రజలకు మరింత ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపా రు. ఈ వంతెన నిర్మాణం పై రేపు సీఎంకు ఏరియల్ సర్వే ద్వారా వివరించనున్నట్లు మంత్రి తెలియజేశారు.పెండింగ్ లో ఉన్న భూత్పూర్ నేరేడుగామ్ ముంపు గ్రామా ల ప్రజలకు సరైన పరిహారం ప్రకటించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వివరిం చారు.అగమ్యగోచరశీ గా ఉన్న ముంపు గ్రామాల ప్రజ ల కష్టాలను రేపు ముఖ్య మంత్రి కి వివరించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలి పారు. ముంపు గ్రామాల ప్రజలకు 1500 కోట్ల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చేందుకు అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రైతుల తరపున ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగం గా 99 శాతం రైతులను ఒప్పించి భూ నిర్వాసితులకు ఎకరానికి 20 లక్షల రూపా యలు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదన్నారు. భూత్పూర్ రిజర్వాయర్లో 15 టీఎంసీ ల నీటిని నిలుపు కోవడానికి అవకాశం కల్పిం చేలా రేపు జరగబోయే ఏరి యల్ సర్వే ద్వారా సీఎంకు వివరిస్తానని మంత్రి తెలిపా రు. భూత్పూర్ రిజర్వాయర్లో 15 టీఎంసీల నీటిని నిలుపు కోగలిగితే ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని మంత్రి వెల్లడించారు. రేపు జరగబోయే సీఎం పర్యట నను విజయవంతం చేయా లని రైతులకు ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

## అదనపు కట్నం వేధింపుల కేసులో
## భర్తకు ఏడాది జైలు శిక్ష -- రూ.20 వేల జరిమానా




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 3: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో నిందితుడికి గౌరవనీయ సిద్దిపేట ఒకటవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.సిద్దిపేటకు చెందిన కొత్వాల్ లహరిక (23) తన భర్త కొత్వాల్ సందీప్ (29) అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసుపై పూర్తి స్థాయి విచారణ జరిపిన అనంతరం నేరం రుజువు కావడంతో గౌరవనీయ న్యాయమూర్తి కుమారి తరుణి గారు నిందితుడికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధించారు. అలాగే రూ.10,000 జరిమానాతో పాటు వరకట్న నిషేధ చట్టం కింద మరో రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య గారు బలమైన వాదనలు వినిపించి సాక్ష్యాధారాలను సమర్పించారు. పోలీసు శాఖ తరపున అప్పటి ఇన్స్పెక్టర్ వై. వెంకట్ రెడ్డి తొలి దర్యాప్తు అధికారిగా, ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ గౌడ్ రెండవ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు.ప్రస్తుత టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. మురళి పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాస్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రాంప్రసాద్లు సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరిచి కేసు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.బాధితురాలికి న్యాయం జరిగేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన
## జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 3: సిద్దిపేట జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) సభ్యులు బుధవారం సిద్దిపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించారు.మొగుళ్ల భద్రయ్య సూచన మేరకు నిర్వహించిన ఈ సందర్శనలో కమిటీ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ జ్యోతి గారిని కలిసి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలు, సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరించారు.ఈ సందర్భంగా పలువురు రోగులు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి నెల ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలిస్తూ, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షుడు నెమలి సుభాష్, ఉపాధ్యక్షులు జి. ప్రభురాజ్, సంపత్, కార్తిక్ రెడ్డి, గౌరవ సలహాదారు బోయ రాములు, టౌన్ అధ్యక్షురాలు సునిత, ఉపాధ్యక్షుడు రం గోపాల్, జాయింట్ సెక్రటరీ సుజాత, జనరల్ సెక్రటరీ వెంకటలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

### నారాయణపేట జూన్ 3:
## పేట జిల్లా కేంద్రంలోనే పూర్తి స్థాయి వైద్య సేవలు అందించాలి



నారాయణపేట జూన్ 3:నారాయణపేట జిల్లా కేంద్రం లోనే పూర్తి స్థాయి వైద్య సేవలను పునరుద్ధరించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని నారాయణపేట జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.సి ఎం. నారాయ ణపేట జిల్లాకు గురువారం విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా ప్రజల తరపున ఈ బహిరంగ లేఖ రాస్తున్నాననీ పేర్కొన్నారు..నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభు త్వ ఆసుపత్రి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. మరోవైపు, జిల్లా కేంద్ర ప్రజ లకు అందుబాటులో ఉండా ల్సిన వైద్య సేవలను పట్టణా నికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల (మెడికల్ కాలేజీ) పరిధిలోకి తరలించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.ముఖ్యంగా మహి ళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాల్లో గాయప డిన బాధితులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన పేద ప్రజలు జిల్లా కేంద్రం నుండి దూరంగా ఉన్న ఆసు పత్రికి చేరుకోవడానికి తీవ్ర కష్టాలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ దూరం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది.జిల్లా ఏర్పడి న తర్వాత ప్రజలకు మెరుగై న వైద్య సేవలు అందుతా యని ఆశించినప్పటికీ, ప్రస్తుతం జిల్లా కేంద్రంలో పూర్తి స్థాయి ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయడం, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియ మించడం, అత్యవసర సేవ లు, ప్రసూతి సేవలు, ట్రామా కేర్ వంటి సేవలను జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉంచడం అత్యంత అవసరం.ఈ సమస్యపై మేము పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాము. నారా యణపేట జిల్లా కేంద్రంలోనే వైద్య సేవలు పునరుద్ధ రించాలని డిమాండ్ చేస్తూ సుమారు 2000 మంది ప్రజలతో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కవ్వినతిపత్రం సమర్పించా ము. అదేవిధంగా ప్రజల వైద్య హక్కులు హరించ బడుతున్నాయనే అంశంపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యా దు చేయగా, కమిషన్ కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసిన విషయం ప్రభు త్వ దృష్టికి తీసుకువస్తు న్నాము.అందువల్ల, మీరు నారాయణపేట జిల్లా పర్య టన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పునరుద్ధరించాలి.జిల్లా కేంద్రంలోనే పూర్తి స్థాయి వైద్య సేవలను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి.గర్భిణీలు, వృద్ధులు మరియు ప్రమాద బాధితుల కోసం ప్రత్యేక అత్యవసర వైద్య విభాగాలను ఏర్పాటు చేయాలి.జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, నర్సులు, సిబ్బందిని నియ మించాలి.ప్రజల అభిప్రా యాలను తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలి.ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, మానవ హక్కులకు సంబం ధించిన ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## నకిలీ పోలీసుల ముఠా అరెస్ట్..కిడ్నాప్, వసూళ్లు,
## బెదిరింపుల కేసు ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు



సైబరాబాద్, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జగద్గిరిగుట్ట పోలీసులు, కూకట్‌పల్లి సీసీఎస్ బృందం సమన్వయంతో కిడ్నాప్, పోలీసులుగా నటించడం, అక్రమ వసూళ్లు, అక్రమ నిర్బంధం, బెదిరింపులు, మోసం, సంఘటిత నేర కార్యకలాపాలకు పాల్పడిన నకిలీ పోలీసుల ముఠాను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఘటనలో ఫిర్యాదుదారు కావూరి పూర్ణచంద్రరావు (42), జయనగర్, కూకట్‌పల్లి నివాసి. మే 18న శోభోదయ కాలనీ వద్ద బైక్‌పై వెళ్తుండగా కారులో వచ్చిన నిందితులు తమను పోలీసులమని చెప్పి, హర్యానాలో కేసు నమోదైందని నమ్మించి బలవంతంగా కారులో ఎక్కించుకున్నారు. అనంతరం మొబైల్ ఫోన్, ఏటీఎం కార్డు, నగదు స్వాధీనం చేసుకుని బ్యాంకు వివరాలు, పాస్ వార్డు తెలుసుకున్నారు. నకిలీ వీడియో కాల్ ద్వారా హర్యానా పోలీసు అధికారిగా మరో వ్యక్తిని చూపించి బాధితుడిని మరింతగా నమ్మించారు. అనంతరం సూర్యాపేటకు తీసుకెళ్లి ఏటీఎంల ద్వారా రూ.1 లక్ష, ఫోన్‌పే ద్వారా రూ.1 లక్షతో పాటు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా మరికొంత మొత్తం బదిలీ చేయించి మొత్తం రూ.5.26 లక్షలు అక్రమంగా వసూలు చేశారు. తర్వాత బాధితుడిపై దాడి చేసి సిమ్ కార్డు తీసేసి, సాధారణ మొబైల్ ఇచ్చి నిర్జన ప్రదేశంలో వదిలి పరారయ్యారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఏ1 నాగరాజు రఘువర్మ అలియాస్ కార్తికేయ అలియాస్ వంశీ అలియాస్ అల్లూరి విజయరామ్ అలియాస్ కల్. కార్తికేయ సింగ్, ఏ2 యశ్వంత్ సింగ్ అలియాస్ రాహుల్, ఏ4 సత్యభాన్ సింగ్ అలియాస్ ఠాకూర్, ఏ6 తంగెళ్లపల్లి నాగేంద్ర వర్మలను అరెస్ట్ చేశారు. ఏ3 ప్రదీప్ కుమార్ మిశ్రా, ఏ5 సునీల్ కుమార్ అలియాస్ ఫౌజీ పరారీలో ఉన్నారు. విచారణలో జైలులో పరిచయమైన వీరు విడుదల అనంతరం సంఘటిత ముఠాగా ఏర్పడి వ్యాపారవేత్తలు, ఆర్థికంగా బలమైన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. నకిలీ పోలీసు యూనిఫారాలు, ఐడీ కార్డులు, ర్యాంక్ బ్యాడ్జీలు, హ్యాండ్‌కఫ్స్, ముద్రలు, నకిలీ ప్రభుత్వ పత్రాలు, నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎయిర్ పిస్టల్, దేశీయ తయారీ 7.65 ఎంఎం పిస్టల్, పోలీసు యూనిఫారాలు, నకిలీ ఐడీ కార్డులు, హ్యాండ్‌కఫ్స్, పోలీసు ముద్రలు, నకిలీ ప్రభుత్వ పత్రాలు, నకిలీ నంబర్ ప్లేట్లు, సిమ్ కార్డులు, టాటా టియాగో కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, అదనపు డీసీపీ పురుషోత్తం పర్యవేక్షణలో ఏసీపీ కుత్బుల్లాపూర్ బాలగంగిరెడ్డి, ఏసీపీ క్రైమ్స్ నాగేశ్వరరావు, డీఐ పి. నరేంద్రరెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట పోలీస్ క్రైమ్ టీమ్, కూకట్‌పల్లి సీసీఎస్ బృందాలు ఛేదించాయి.

### మహిళల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు
## మడికొండలో జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌కు భూమి పూజ




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్03(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా మడికొండ మహిళా ప్రాంగణంలో డీఆర్‌డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌కు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలిసి శంకుస్థాపన చేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా వివిధ రంగాల్లో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మహిళలు, పెట్రోల్ బంక్ నిర్వహణలోనూ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ప్రభుత్వం మహిళలను లబ్ధిదారులుగానే కాకుండా యజమానులుగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, మహిళలను స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆదాయ వనరుల విస్తరణకు ఈ పెట్రోల్ బంక్ దోహదపడుతుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఐనవోలు ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలకు సంబంధించి మహిళా సభ్యులకు ఆర్థిక సహాయ చెక్కులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సంయుక్తంగా అందజేశారు. మహిళలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో మరింత ముందుకు సాగి ర్థికంగా బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్, బీపీసీఎల్ ఎండి సుధీర్, ఐకేపీ రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐకేపీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు
## టెక్నాలజీ వినియోగంతో మంచి ఫలితాలు

తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 03 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడను శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను సీపీ,డీసీపీ,ఏసీపీ ప్రజా ప్రతినిధులు,పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కి స్వాగతం పలికిన పోలీస్ అధికారులుతదుపరి పోలీస్ సిబ్బందికి సీపీ తో కలిసి హెల్మెంట్లను పంపిణి చేయడం జరిగింది.ఈ




సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దొంగతనాలు, హత్యలు ఇతరత్రా సంఘటనల్లో వెంటనే నిందితులను పట్టుకోవడంలో పోలీసులు టెక్నాలజీని బాగా వినియోగించుకుంటున్నారని అభినందించారు. ప్రజా పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా అవినీతికి తావు లేకుండా పోలీస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు. దీనివల్ల పోలీస్ స్టేషన్లలో అవినీతి అనేది లేకుండా పోయిందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు నిర్విరామ కృషి చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నాలుగు పోలీస్ స్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే ఏసీపీ కార్యాలయానికి కూడా నూతన భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ సర్కిల్‌లో అభివృద్ధి పనులపై
## జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ క్షేత్రస్థాయి పరిశీలన
### -వర్షపు నీటి నిల్వ సమస్యలకు
### శాశ్వత పరిష్కారాలపై అధికారులకు ఆదేశాలు



శేరిలింగంపల్లి, జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ ల కమిషనర్ నారాయణ్ అమిత్, బుధవారం మియాపూర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దకుడి చెరువు, పటేల్ చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం జాతీయ రహదారి పరిసర ప్రాంతాలు, అలాగే మియాపూర్ సర్కిల్‌లోని వివిధ కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ..డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పనులను వేగవంతం చేయాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చెరువుల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి నిల్వ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిరోధానికి. సమిష్టిగా కృషి చేయాలి

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 3 : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయం.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవజాత శిశువుల సంరక్షణకు ఆధునిక పరికరాల ఏర్పాటు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎస్ఎన్సీయూకు 9 లక్షల విలువైన వైద్య పరికరాలు అందజేత

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయి

ఆసుపత్రి అభివృద్ధికి మరింత సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన కల్లా ఫౌండేషన్‌కు అభినందనలు



ఖమ్మం, జూన్ 03:లోకల్ గైడ్ :సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రశంసించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్సీయూ)లో ఏర్పాటు చేసిన 9 లక్షల విలువైన వివిధ ఆధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తన కుటుంబ పరిధిని దాటి సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు వచ్చే సంస్థలు, వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ప్రజలకు ఉపయోగ పడే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, వైద్య సేవల విస్తరణకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో అవసరమైన రంగాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రానికి అందించిన ఆధునిక పరికరాలు అనేక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చిన్నారుల చికిత్సకు ఉపయోగపడతాయని చెప్పారు. నవజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో దోహదపడతాయని, ఆసుపత్రిలో చికిత్స నాణ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు.కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకారం కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, కల్లా ఫౌండేషన్ చైర్మన్ పాపారావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వల్లభనేని రామారావు, ప్రతినిధులు పసుమర్తి రంగా రావు, సాంబశివ రావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్ భగవాన్ కథ మొదటి రోజు కార్యక్రమం కలశ యాత్ర, భగవత్ మహాత్మ్యం, గోకర్ణ ఉదంతం



కుత్బుల్లాపూర్ జూన్ 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)శ్రీమద్ భాగవత కథ కార్యక్రమాలు వారం రోజులు పాటు ఘనంగా నిర్వహించడానికి పూనుకున్నారుశ్రీమద్ భగవాన్ కథమొదటి రోజుకలశ యాత్ర, భగవత్ మహాత్మ్యం, గోకర్ణ ఉదంతంరెండవ రోజుశుక్‌దేవ్ రాక, పరీక్షిత్ జననం, భీష్ముడి కథ, హిరణ్యాక్షుని వధమూడవ రోజుకపిల్ ధ్రువ పాత్ర, సతి పాత్ర, నరసింహ అవతారంనాల్గవ రోజువామన అవతారం, శ్రీరాముని జన్మ మరియు కృష్ణుని జన్మ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్ పర్లి వైజనాథ్ఒకవైపు మీరు శ్రీమద్భాగవత కథను వినడం ద్వారా మోక్షానికి మార్గం సుగమం చేస్తుండగా, మరోవైపు ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం మీకు లభిస్తుంది. పార్లీ వైజనాథ్‌లోని శ్రీ వైద్యనాథ జ్యోతిర్లింగాన్ని సందర్శించే భక్తులకు మరియు ఆకలితో ఉన్న నిరుపేదలకు ప్రతిరోజూ భోజనం అందించే ఈ దివ్య కార్యంలో మా ట్రస్ట్ రేయింబవళ్లు నిమగ్నమై ఉంది.ధర్మానికి భాగస్వామి అవుతూ మేము స్వచ్ఛందంగా ఆహార విరాళం అందించాలనుకునే భక్తులు.మీ విరాళం కొనసాగించవచ్చు ఈ ఆహార వ్యవస్థ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తుందని నిర్వాహకులు తెలిపారుభగవత్ నిపుణుడు శ్రీ పండిట్ ఉత్తమ్ శాఖీజీ మహారాజ్(మార్గదర్శి మరియు ప్రచారకర్త – శ్రీ అత్రాపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్శ్రీ అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ఖాతా నెం: 0503104000057707బ్యాంక్: ఐడిబిఐ బ్యాంక్, దీ=.పర్లి వైజ్నాథ్ ఐఎఫ్సిసంప్రదించండి: 8975 570 570, 9168 76 70 70ప్రస్తుత కథహిమాయత్‌గర్ (హైదరాబాద్)31 మే నుండి 06 జూన్ 2036 వరకుపూణే (మహారాష్ట్ర) ఈ కార్యక్రమంలో నిర్వహిస్తారు

## పిడుగుపాటుకు 35 మేకలు మృతి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



వెంకటాపురం : లోకల్ గైడ్ :ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన మజ్జి చంద్రావు కుటుంబానికి చెందిన 35 మేకలు పిడుగుపాటుకు మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. ఆలుబాక గ్రామ సమీపంలోని చెరువు వద్ద మేకలను మేపుతున్న సమయంలో గాలి, వర్షం రావడంతో చంద్రావు భార్య చిన్నక్క మేకలతో కలిసి ఓ చెట్టు కింద ఆశ్రయం పొందారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా పిడుగు పడటంతో 35 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మేకల పెంపకమే జీవనాధారంగా ఉన్న తమ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్లు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 3 రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఎం.పీ.ఓలు, వివిధ శాఖల అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన విధి, విధానాలు, ప్రస్తావించాల్సిన అంశాలు, ప్రజలకు విశదపర్చాల్సిన విషయాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం గురించి అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు దిశానిర్దేశం చేశారు. గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. సభ నిర్వహణకు ఒకరోజు ముందే టాంటాం ద్వారా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు ముందస్తుగానే సమాచారం తెలియజేయాలని తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ గురించి సభలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా కోరాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలులో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర క్రియాశీలకం అయినందున రాజకీయ పార్టీలు సత్వరమే బీ.ఎల్.ఏలను నియమించుకుని నిర్దేశిత నమూనాలో జాబితాను సమర్పించేలా ప్రజాప్రతినిధులను కోరాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటల మార్పిడి ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేయాలని, వర్షపు నీటి నిలువ, పొదుపుగా సాగు జలాల వినియోగం, అవసరం మేరకే ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించాలని హితవు పలికారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రకృతి సమతుల్యత కోసం అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపదమిత్ర వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవడం, ఎవరికైనా విపత్తుల వల్ల నష్టం సంభవిస్తే ఆయా పథకాల ద్వారా ప్రభుత్వాలు అందించే నష్టపరిహారం గురించి సభలలో తెలియజేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, తడి,పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని, వాల్టా, వన్యప్రాణి సంరక్షణ చట్టాల గురించి తెలియజేయాలని సూచించారు. రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, సానిటేషన్ వంటి వాటి కోసం ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరిస్తూ, వారి నుండి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని, రహ్ వీర్ వంటి పథకాల గురించి వారికి విశదపర్చాలని అన్నారు. ఆపద్బంధు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వంటి వాటిని అర్హులైన వారి సద్వినియోగం చేసుకునేలా ఆయా పథకాల గురించి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం గురించి, రెండవ విడత ఇళ్ళ మంజూరీ ప్రక్రియ గురించి సభలలో వివరించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, గ్రామ, వార్డు సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, డీ.ఎఫ్.ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

- ముఖ్యమంత్రి సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలిరండి : డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ జూన్ 3 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)

మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న జడ్చర్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. జడ్చర్ల - గంగాపూర్ మధ్యలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సభా ఏర్పాట్లలో భాగంగా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి సభకు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని, గ్రామ స్థాయిలోనూ సమన్వయం పెంచి సభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పేర్కొన్నారు.రైతులు,మహిళలు,యువత,పేదలకు ఉపయోగపడే పథకాలు అమలు అవుతున్నాయని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడి పైన ఉందని ఆయన అన్నారు.గత పది యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులను విస్మరించిందని ఆయన ఆరోపించారు.మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నారని ఇప్పుడు వారి ఆశీస్సులతో మన ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేసుకుని మన ఉమ్మడి జిల్లాలో సాగు,తాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకుందామని ఆయన చెప్పారు. ఈ నెల 5 వ తేదీన జడ్చర్ల లో జరగనున్న, ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడానికి ప్రతి గ్రామం నుంచి,మండలం నుంచి కార్యకర్తలను తీసుకొని రావాలని, ప్రతి మండలం నుంచి కనీసం 5 నుంచి 6 వేల మంది కార్యకర్తలు ముఖ్యమంత్రి సభకు రావాలని మొత్తం మీద మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి 15 నుంచి 18 వేల మంది కార్యకర్తలు హాజరు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి.....

రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా

ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

పంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు

ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, జూన్ 3:లోకల్ గైడ్ :వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్-అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు.పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.రామగుండం ఎరువుల కర్మాగారం తరచూ ఉత్పత్తి నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.ఖమ్మం జిల్లా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు.జిల్లాలో అనేకసార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న పంటలు, తోటలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఘన శ్రీకారం



మంగపేట : లోకల్ గైడ్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఆచార్య జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని బుధవారం మంగపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పొదెం మేనక ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, బడిబాట ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బాలికలకు కరాటే శిక్షణ, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సేవలు వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పలు ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తోందని, గ్రామంలోని ప్రతి బాలబాలికను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, వెంకటేశ్వర్ రెడ్డి, సతీష్ కుమార్, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నోవోస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ఘన ప్రారంభం.

**క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.**



జడ్చర్ల జూన్ 3 లోకల్ గైడ్.జడ్చర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నోవస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిధులు రిబ్బన్ కట్ చేసి



ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన మరియు ఆధునిక వైద్య సేవలను అందించాలని లక్ష్యంతో మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్డియాలజీ, డెర్మటాలజీ, తదితర విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ఆధునిక పరికరాలు మరియు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో రోగులకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్య రంగంలో ఇటువంటి వైద్య సంస్థలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కూడా క్లినిక్ నిర్వాహకులను అభినందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ప్రముఖ నేతలు

## కాంగ్రెస్ గూటికి -- ఎమ్మెల్యే వెంకట్రావు సమక్షంలో చేరిక



చర్ల : లోకల్ గైడ్ :చర్ల పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఊతమిచ్చే పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు, ముఖ్యంగా పద్మశాలి సంఘానికి చెందిన ప్రభావవంతమైన నేతలు చింత నాగేంద్రబాబు (నాగబాబు), ఇరసవడ్ల రాము, చిప్ప మూర్తి, అలవాల మురళి, అలాగే సీపీఎం పార్టీ సభ్యుడు బండారి నరసింహారావు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడిన చింత నాగేంద్రబాబు (నాగబాబు), కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పద్మశాలి సంఘంలో బలమైన ప్రజాదరణ కలిగిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడంతో చర్ల పట్టణంలో పార్టీకి మరింత బలం చేకూరిందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస చేరికలు కాంగ్రెస్ పార్టీ ప్రభావం గ్రామాలు, పట్టణాల్లో పెరుగుతున్నాయనే విషయాన్ని సూచిస్తున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు లంకరాజు, తాండవరాయుడు, ముమ్మానేని అరవింద్, నానిబాబు, బ్రహ్మానందరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలపై ఆందోళన



లోకల్ గైడ్ మాదాపూర్:అయ్యప్ప సొసైటీలోని సీజీఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఎదురుగా భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.స్థానికుల సమాచారం ప్రకారం, నిర్మాణానికి మంజూరైన అనుమతులకు భిన్నంగా అదనపు అంతస్తులు, నిబంధనలకు విరుద్ధమైన మార్పులు చేపడుతున్నారని చెబుతున్నారు. దీంతో భవిష్యత్తులో భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో భవన నిర్మాణాలకు సంబంధించి కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు వాటిని బేఖాతరు చేస్తూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని అంటున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం ఈ వ్యవహారంలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే స్పందించాల్సిన అధికారులు ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని చెబుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ కనీసం నోటీసులు జారీ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు కాలయాపన చేయడం వల్ల అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఏసీ గదుల్లో కూర్చొని అధికారులు కేవలం ఫైళ్లకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను సహించబోమని పలుమార్లు ప్రకటించినప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోందని ప్రజలు అంటున్నారు. అయ్యప్ప సొసైటీలో కొనసాగుతున్న ఈ నిర్మాణంపై తక్షణ విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వ్యవసాయం నుంచి త్రాగునీటి వరకు ప్రతి రంగంలో ముందస్తు ప్రణాళిక అవసరం....

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా

### ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### ఇందిరమ్మ ఇళ్లు, 2బిహెచ్‌కే గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### ఖమ్మం నగర అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలి

ఖమ్మం, జూన్ 3:లోకల్ గైడ్ :వ్యవసాయం నుంచి త్రాగునీటి వరకు ప్రతి రంగంలో ముందస్తు ప్రణాళిక అవసరమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖరీఫ్-2026 వ్యవసాయ ప్రణాళిక, ఖమ్మం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్-2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అన్ని ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం నుంచే రైతు వేదికల ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలు, ఇతర సాగు ప్రాంతాలను గుర్తించి రైతులకు తగిన ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని తెలిపారు.వర్షపాతం పరిస్థితులపై నిరంతరం రైతులకు సమాచారం అందించాలని, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ వ్యవసాయ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా యూరియా లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, ఇతర ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పచ్చిరొట్టే విత్తనాల సబ్సిడీ నిజమైన రైతులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంట కోత అనంతరం వరి కొయ్యలు, పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొంటూ, అధికారుల సూచనలను పట్టించుకోకుండా పొలాల్లో నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పునఃసమీక్షించాలని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని రైతు వేదికల ద్వారా ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగులో దేశంలో అగ్రస్థానంలో ఉందని, ఖమ్మం జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు. మరో మూడు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా తెలంగాణను మరింత ముందంజలో నిలిపేందుకు అధికారులు, రైతులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం ఉద్యాన పంటల విస్తరణేనని, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగును ఎంత విస్తీర్ణంలో చేపట్టినా ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఎలాంటి పరిమితి లేదని స్పష్టం చేశారు.జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారత వాతావరణ శాఖ సమాచారం ఆధారంగా నాగార్జునసాగర్‌కు నీటి లభ్యతపై అంచనాలు వేసుకుంటూ ఖరీఫ్ కాలువల నిర్వహణపై వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కాలువలలో ఉన్న బ్రీచ్‌లు, మరమ్మతు పనులు, నిర్వహణ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్ పనులను ప్రాధాన్యతతో చేపట్టడంతో పాటు అవసరమైన అటవీ అనుమతులు పొందాలని సూచించారు. సత్తుపల్లి పట్టణంలో నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీటి వనరు ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి వనరు లేకపోతే ప్లాంట్ వినియోగంపై ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నగర సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రజల అంగీకారం ఉన్న ప్రాంతాల్లో నగర అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలన్నారు.జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులను వేగవంతం చేయాలని సూచించారు. నగరంలోని డివైడర్లపై అందమైన మొక్కలు నాటేందుకు అటవీ శాఖతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల, ఖమ్మం నగర పరిధిలోని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. మిగిలిన పనులకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఒక్క గుడిసె కూడా మిగలకుండా చూడాలని, మొదటి దశలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మంజూరు పొందినప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన పేద కుటుంబాలకు అవకాశం కల్పించాలని సూచించారు. రెండవ దశలో అత్యంత పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఆర్ అండ్ బి శాఖ చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని, చివరి దశలో ఉన్న మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలను వెంటనే పూర్తి చేసి వినియోగానికి అప్పగించాలని సూచించారు. ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాలుగు లైన్ల రోడ్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కొత్తగా ప్రారంభమైన ఆసుపత్రులలో సేవలను మరింత విస్తరించాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గిరిజన ప్రాంతాల్లో సోలార్ పంపుసెట్ల ఏర్పాటుకు, ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిగా సోలార్ విద్యుత్ వాడే విధంగా ఏర్పాట్లు చేయాలని, కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిల్పారామానికి అవసరమైన అదనపు భూసేకరణ పనులు చేపట్టాలని, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూన్ నెల చివరి నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి గ్యాప్ లేకుండా పూర్తి చేయాలని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్-2026 వ్యవసాయ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా వివిధ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. సహజ వ్యవసాయం, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు.జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, యూరియా వృథా కాకుండా అవసరమైన పరిమాణంలో మాత్రమే పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూన్ 3:తెలంగాణ రష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి 4వ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం, కాట్రేవుపల్లి మక్తల్, నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏరియల్ సర్వే, పనులను పరిశీలించ డం కోసం రానున్న నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పా ట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.మక్తల్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్య టన బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారు లు, సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నారాయణపేట జిల్లా పోలీసులతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన పోలీసు బల గాలతో కలిపి మొత్తం 600 మంది పోలీసులను బందో బస్తు విధుల్లో నియమించి నట్లు తెలిపారు.ఈ బందో బస్తులో 1 అదనపు ఎస్పీ, 7 డీఎస్పీలు, 19 సీఐలు, 52 ఎస్సైలు, 71 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టే బుళ్లు, సుమారు 400 మంది కానిస్టేబుళ్లు, మహిళా పోలీ సులు, హోం గార్డులు పాల్గొం టున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పా ట్లను మొత్తం 11 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు అదనపు ఎస్పీ, డీఎస్పీ, సీఐ లను ఇన్‌చార్జీలుగా నియ మించినట్లు తెలిపారు. భద్ర తా విధుల్లో ఉన్న అధికారు లు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, ప్రతి అంశాన్ని నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.హెలిప్యాడ్ నుండి కాన్వాయ్ మార్గం ద్వారా మక్తల్ మండలం కాట్రేవుపల్లి శివారులోని లిఫ్ట్ స్టేజ్-1 వరకు రోడ్ ఓపెనింగ్ పార్టీలు, ఆర్ ఏ ఎఫ్ బృందాలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్ సిబ్బంది, రూఫ్‌టాప్ సెంట్రీలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు, పార్కింగ్ నిర్వహణ సిబ్బందిని మోహరించినట్లు ఎస్పీ తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని విధుల్లో ఉన్న సిబ్బందికి సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి తాగునీరు, భోజన వసతులు, బయటి జిల్లాల నుండి వచ్చిన పోలీసు సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధా న్యత కలిగిన కార్యక్రమమని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు కేటాయిం చిన బాధ్యతలను పూర్తి అప్రమత్తతతో నిర్వ ర్తించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా, భద్రతా లోపాలు తలెత్తకుండా రూట్ మానిటరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్ధవంతంగా నిర్వహించా లని సూచించారు.ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, నాగేష్, ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్-సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ .

## ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్.

(టీఆర్టీఎఫ్)హర్షం!



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జూన్ 3. (లోకల్ గైడ్)ఉపాధ్యాయులకు ఇది నిజంగా ఒక పెద్ద ఊరట కలిగించే శుభవార్త! ఏటా జరిగే రెండు సాధారణ టెట్ లతో పాటు, ఇన్-సర్వీస్ టీచర్ల కోసం రెండు ప్రత్యేక టెట్‌లు నిర్వహించడానికి అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (మెమో నం. 2691/పావతీ.×××/2026-2) జారీ చేయడం అత్యంత అభినందనీయం. ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకొని, వారి భవిష్యత్తుకు భరోసానిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు.31 ఆగష్టు, 2028 లోగా ఇన్-సర్వీస్ టీచర్లందరూ తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలని అపెక్స్ కోర్ట్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ గడువును దృష్టిలో ఉంచుకొని, ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం టిఆర్టిఎఫ్ సహా పలు ఉపాధ్యాయ సంఘాలు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీకూడా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని బలంగా తీసుకొని వెళ్ళినందునే ప్రత్యేక టెట్ నిర్వహణ ఉత్తర్వులు వచ్చాయి. సాధారణ అభ్యర్థులతో కాకుండా, ఇన్-సర్వీస్ టీచర్లకు నిర్వహించనున్న ప్రత్యేక టెట్ తో తమకు లభించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి.అపెక్స్ కోర్టు గడువు విధించిన లోపే అర్హత సాధించడానికి ఈ రెండు ప్రత్యేక టెట్‌లు ఉపాధ్యాయులకు ఒక సువర్ణావకాశం. ప్రభుత్వం తీసుకున్న ఈ ఉపాధ్యాయ అనుకూల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము.ఇన్-సర్వీస్ టీచర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విజయవంతంగా టెట్ పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నాము.

## అందుబాటులో జీలుగా విత్తనాలు...

వరి కల్లాలను కాల్చవద్దు...

బెల్లంపల్లి వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్ కుమార్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అదేవిధంగా వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని బెల్లంపల్లి వ్యవసాయ శాఖ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ తెలిపారు.బెల్లంపల్లి మండలానికి 333బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయని,పిఎసిఎస్ ద్వారా పంపిణి చేస్తారని,30కెజి ల బస్తా 4వేల9వందల 5 రూపాయలు రైతు చెల్లించాలని,2వేల4వందల53 రూపాయలు అని,వరి పంట వేయబోవు రైతులు,పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్,ఆధార్ జీరాక్స్ లతో ఎఈఓ లను సంప్రదించాలని ఆయన కోరారు.రైతు సోదరులు దయచేసి ఎవరు కూడా వరికల్లాలను కాల్చవద్దని,దీనివల్ల భూముల్లో మనకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించి పంటకు పోషకాలు అందవు,గాలి కాలుష్యం వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ మనుగడకి ఇబ్బంది కలుగుతుందని,అంతేకాకుండా దీనివలన ఇతర రైతుల ఆస్తులు కాలి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరుగుతుందని తెలిపారు.ఇలాంటి ఘటనలకు పూర్తి బాధ్యత వారే వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.గత నెల రోజుల నుండి వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది అన్ని గ్రామాలలో రైతులకు వరికళాలు కాల్చడంలో జరుగుతున్న నష్టాలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ఇలాంటి ఘటన వలన చాలా చోట్ల ఆస్థి నష్టం,ప్రాణ నష్టం జరిగినట్లు వార్తలు చూస్తూనే ఉన్నామని,అయినా నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు వరి కల్లాలను కాల్చకూడదని,ఎవరైనా కాల్చినట్టలు సమాచారం వస్తే వారిని ఆపడానికి ప్రయత్నం చేసి,తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## హామీలు నెరవేర్చకుంటే గత పాలకులకు పట్టిన గతే

-పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరగాలి

-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 3 : అధికారంలోకి రావటానికి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటి అమలు కొర్రిలు పెడుతూ ప్రజల అగ్రహానికి గురవుతుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం ఎర్రబోడులో బుధవారం వైరా డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు కూలీలకు ఇస్తానన్నా రూ.2500 ఊసేలేదన్నారు. రైతులకు రుణమాఫీ సగంలో అపేశారని, రైతుకు పెట్టుబడి భరోసా అందటంలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లు దక్కాలన్నారు. లబ్ధిదారులను ఎల1,ఎల2,ఎల3 గా విభజించిన ప్రభుత్వం మొదటి విడుతలో ఎల1 జాబితాలో వారి పూర్తి అందలేదని, రెండో విడుతలో విడుదల చేసిన ఇండ్లలో సైతం ఎల1 జాబితా కే సరిపోతున్నాయన్నారు.మొదటి విడుతలో వైరా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాగా, రెండో విడుతలో 2500 మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎల2,ఎల3 జాబితాలోని అర్హులకు ఏనాటికి ఇండ్లు అందుతాయనే అర్ధంకాని పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని విమర్శించారు. అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నా అవి పూర్తికావటానికి దీర్ఘకాలం పడుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు మంజూరు చేయటంతోనే సరిపుచ్చుకోకుండా నిధులు వెంటనే విడుదల చేయటం ద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. సింగరేణి మండలం గుండా వెళ్తున్న సీతారామప్రాజెక్టు నీళ్లు తో సింగరేణి మండల ప్రజలకు ఉపయోగపడక పోవటం విచారకరమన్నారు. సీతారామద్వారా సింగరేణికి నీళ్లు ఆందించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సుంకర సుధాకర్, దొంతబోయిన నాగేశ్వరరావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 న జడ్చర్ల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక.

సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి.



జడ్చర్ల జూన్ 3 లోకల్ గైడ్.జడ్చర్ల పట్టణ పర్యటనకు జూన్ 5 న రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతంగా నిర్వహించేందుకు గాను గంగాపూర్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న సభ స్థలాన్ని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి,జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సభావేదిక,ప్రజలు కూర్చునే ఏర్పాట్లను,వాహన పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ,త్రాగునీరు,విద్యుత్ భద్రత చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని సూచించారు. జడ్చర్లకు ముఖ్యమంత్రి రాక నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఓతమిస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చెరువు చేసే అవకాశం గా ఈ పర్యటన నిలుస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మంచినీటి పథకం నిర్మాణ పనుల పరిశీలన.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)..బెల్లంపల్లి పట్టణానికి గోదావరి నుంచి మంచినీటిని అందించాలని ప్రయత్నంలో భాగంగా చేపట్టిన అమృత్ 2.0పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య బెల్లంపల్లి చైర్ పర్సన్ దావ స్వాతి తో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గోదావరి మంచినీటి పనులు నత్త నడకన సాగుతున్నాయని,త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు.అదేవిదంగా మున్సిపల్ చైర్ పర్సన్ పట్టణంలో డంపింగ్ యార్డు సమస్యను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,డంపింగ్ యార్డు ఏర్పాటు కొరకు 2స్థలాలను పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం కొరకై పట్టణంలో స్కూల్ నిర్మించే ప్రదేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి అనుమతులకు సంబంధించి సమస్య ఉందని తెలుపగా సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు.అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారిని ఆనుకొని నిర్మించిన అక్రమ షెడ్ లను తొలగించాలని,పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ప్రత్యమ్నాయ స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలోనికి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో ఏదైనా అత్యవసర పరిస్థితులలో ప్రజలు తమకు చెందిన ఇంటిని కాని స్థలాన్ని కానీ తనాఖా పెట్టాలన్నా,విక్రాయించాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి వెంటనే బెల్లంపల్లి పట్టణంలోని ఇళ్లకు,స్థలాలకు రిజిస్ట్రేషన్లు అయ్యేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ కు చైర్ పర్సన్,స్థానిక కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు.అనంతరం పట్టణంలోని పలు బస్తీలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సంబంధిత లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు ధోరణిలో అధికారులు....! ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్...!

రాష్ట్ర అవతరణ దినోత్సవం అనంతరం కూడా మేల్కొని తాసిల్దార్...!



మంచాల మే 4 (లోకల్ గైడ్ ):రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు రాష్ట్ర అవతరణ దినోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు బేకార్ చేసినట్టు తేట తెల్లం అయింది.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ గతంలోనే జీవోలు జారీ చేశారు.జిల్లా సమీకృత అధికారుల భవనాల సముదాయంలో కూడా ప్రతిష్టాత్మకంగా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాలు సైతం అధికారికంగా జరిగాయి. అయినా అధికారులు ఇంకా మేల్కోలేరు అని అర్థమవుతుంది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తొలి సమయంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను ఫోటోలనే ఉంచి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు రెండు రోజుల క్రితం జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాత చిత్రపటాలని పెట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందంటూ ప్రజలు నవ్వుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రభుత్వ అధికారుల పనితీరును ఏ విధంగా కొనసాగిస్తున్నారు అంటూ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ఆదేశాలను అమలు చేయడం ప్రభుత్వ అధికారుల ముఖ్య ఉద్దేశం,అయినా అధికారులు నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరించడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకోవడంపై కావాల్సిన చర్యలు సైతం ఇలాగే నిర్లక్ష్యం దూరంలో సాగుతున్నాయని అందుకు నిదర్శనంగా ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు తెరపైకి వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. మండల స్థాయి విధులు నిర్వహించే అధికారులు సైతం ఇలాంటి ప్రభుత్వ ఆదేశాలపై నిర్లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో దాదాపు పదిమంది అధికారులు ఉన్న ఏ ఒక్క అధికారి కూడా ఈ తప్పును గుర్తించకపోవడం అధికారుల తీర్పు అద్దం పడుతుందని కాంగ్రెస్ పార్టీ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం వివి ప్రసాద్ రావు, సీనియర్ అసిస్టెంట్ జగన్, ఆర్.ఐ లు శ్రీనివాస్, రమేష్, జూనియర్ సహాయకులు నాగరాజు, సహార, హేమంత్, వీ.ఆర్.ఏ లు భాస్కర్ మణికంత, వెంకటయ్య, హేమంత్, ఆపరేటర్ వెంకట్ తో తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్డు మరమ్మతులు చేయాలి... గుంతలమయంతో ప్రజల అవస్థలు..

పట్టించుకోని మున్సిపల్ అధికారులు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయించాలని బెల్లంపల్లి పాత మున్సిపల్ ఆఫీస్ ముందు ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో బధవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రోడ్లు గుంతల మయం కావడం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆ గుంతలలో పడి చాలామంది కింద పడి గాయాల పాలవుతున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు,బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించకపోవడం చాలా దారుణం అని,ప్రజల ప్రాణాలు కాపాడడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా రోడ్లమీద మట్టి కుప్పలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రోడ్డు మీద వెళ్తున్న వాహనదారులకు మట్టి కళ్ళల్లో పడి యాక్సిడెంట్లు అయ్యే అవకాశాలు ఉన్నాయని,లక్షల రూపాయలు వెచ్చించి దుమ్ము ఊడిచే యంత్రాన్ని తీసుకొచ్చినప్పటికీ దానినీ ప్రక్కన పెట్టడంలో అంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ఎమ్మెల్యే స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి తోగరి రాహుల్,ఖమ్మం శ్రీనివాస్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో"



(లోకల్ గైడ్' ఖమ్మం) ఖమ్మం రూరల్ మండలం మరియు ఏదులాపురం మున్సిపాలిటీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఈరోజు ఉదయం 11.00గంటలకు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం మరియు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. కావున ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.గమనిక : లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరుతుంబూరు దయాకర్ రెడ్డిమంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి... లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు.బుధవారం ఆర్సిటీఐ మంచిర్యాలలో ఏర్పాటు చేసిన 14రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్,ఆర్సిటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే,కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్యలతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని,ఆర్సిటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు,నాణ్యత ప్రమాణాలు,ముడి పదార్థాల ఎంపిక,ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు,మార్కెటింగ్ టెక్నిక్స్,వ్యాపార నిర్వహణ,వ్యక్తిత్వ వికాసం,ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు,అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించనన్నట్లు తెలిపారు.

## నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసినా కడియాలకుంట తండా మాజీ సర్పంచ్

మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ వార్డ్ సభ్యులు దేవి రవి నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ అనంతరం మహబూబ్నగర్ ఎంపీ ఓ జయంత్ రెడ్డి ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు దేవీ రవి నాయక్ మరియు మాజీ వార్డు సభ్యులు పిర్య నాయక్ మరియు గ్రామ పెద్దలు సేవ్య నాయక్ శంకర్ నాయక్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్నగర్ గ్రేడ్-1 గ్రంథాలయం నూతన లైబ్రెరియన్ గా వెంకటయ్య



(లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ గ్రేడ్-1 లైబ్రరీ కమిటీ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి నూతన లైబ్రేరియన్ వెంకటయ్య ను హృదయపూర్వకంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు నక్క బాలరాజ్, వీరేష్ కుమార్, జనరల్ సెక్రటరీ క్యాసెట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ జూపల్లి చంద్రశేఖర్, జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖరప్ప పాల్గొని లైబ్రేరియన్ ను సన్మానించారు.

## మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మండల తహసిల్దార్ కృష్ణ,మున్సిపల్ కమిషనర్ రమేష్,మున్సిపల్ చైర్పర్సన్ స్వాతి,అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు అమృత్ 2.0పనులను వేగవంతం చేయాలని,సంబంధిత అధికారులు,గుత్తేదారులు సమన్వయంతో పని చేయాలని,పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని తెలిపారు.ప్రతిపాదిత నూతన డంపింగ్ యార్డు స్థలాన్ని పరిశీలించి ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు,భూ లభ్యత,పర్యావరణ ప్రమాణాల అమలుపై చర్యలు చేపట్టాలని,పట్టణ పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలిపారు.ఫుడ్ ప్రాసెసింగ్ జోన్,పాత డంపింగ్ యార్డ్ను సందర్శించిన అదనపు కలెక్టర్,భూ సంబంధిత అంశాలు, నిర్వహణ పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మార్కెట్ యార్డ్లోని ఆక్రమణలను పరిశీలించి ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలను ఆక్రమణల నుండి విముక్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చట్టపరమైన చర్యలతో ఆక్రమణలను తొలగించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన బిల్లులు,గృహ నిర్మాణ పురోగతి,సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.బెల్లంపల్లి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్ఓ) హోదాలో బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల సేవలు,ఓటరు జాబితా సంబంధిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితాల నిర్వహణ,దరఖాస్తుల పరిష్కారం,ఎన్నికల విధుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది,ఎన్నికల పర్యవేక్షకులు,కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## : మాజీ మంత్రి హరీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన సందర్భంగా వారి నివాసంలో హరీష్ రావు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ శ్రీనివాస్.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... హరీష్ రావు నిరంతర ప్రజాసేవ, అంకితభావం,పరిపాలనా దక్షత మరియు తెలంగాణ అభివృద్ధికి చేసిన విశేష కృషిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా హరీష్ రావు ఎంతో మంది యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేపాల్ ఆర్ఎస్‌పి ఛైర్మన్ లమిచానేతో ప్రధాని మోడీ భేటీ



న్యూఢిల్లీ : నేపాల్‌లో అధికారంలో ఉన్న రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఛైర్మన్ రబీ లామిచ్ఛనే బుధవారం ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రిలు పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా ఉమ్మడి, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పనిచేయాలన్న రబీ ఆకాంక్షను నేను స్వాగతిస్తున్నాను. మా పొరుగు దేశాల భాగస్వామ్యానికి వస్తే.. నేపాల్ మాకు ప్రధాన భాగస్వామి. భారత్ -- నేపాల్ మధ్య ఉన్న ఈ విశిష్టమైన, బహుముఖ సంబంధాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మేము నేపాల్‌లోని కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాము' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## మమతాకు షాక్ : 58 ఎమ్మెల్యేలు తిరుగుబాటు



కోల్‌కతా : మమతాబెనర్జీకి భారీ షాక్ తగిలింది. టిఎంసి పార్టీలో చీలిక వచ్చింది. 58 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీపై తిరుగుబాటు చేశారు. టిఎంసి నిర్ణయాన్ని ఖాతరు చేయకుండా తిరుగుబాటు ఎమ్మెల్యేల తరపున అసెంబ్లీ ప్రతిపక్షనేతగా రితబ్రతా బెనర్జీని గుర్తించాలని అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ తిరుగుబాటు ఎమ్మెల్యేలందరికీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన రితబ్రతా నాయకత్వం వహిస్తున్నారు. వీరందరినీ ఆయనే ప్రత్యేక బస్సులో అసెంబ్లీ వద్దకు తీసుకెళ్లి స్పీకర్‌కు లేఖ కూడా సమర్పించారు. ఎమ్మెల్యేల మద్దతు ప్రకారం రితబ్రతానే అసెంబ్లీ ప్రతిపక్షనేతగా స్పీకర్ ప్రకటిస్తే.. అసెంబ్లీలో టిఎంసికి ప్రతిపక్ష హోదా కూడా ఉండదు. కాగా, టిఎంసి శోభన్‌దేవ్ ఛట్టోపాధ్యాయను ప్రతిపక్షనేతగా ఎన్నుకోవడానికి మద్దతు ఇచ్చింది. అయితే టిఎంసి పార్టీలోని ఎమ్మెల్యేలు శోభన్‌దేవ్‌ని కాకుండా రితబ్రతను ప్రతిపక్షనేతగా మద్దతు ఇచ్చారు. దీంతో పశ్చిమబెంగాల్‌లో కొత్తగా ఈ పరిణామం ముందుకొచ్చింది.

## దేశపు బంగారాన్ని అమ్ముతున్నారా?

### – కేంద్రాన్ని ప్రశ్నించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : డాలర్‌తో పోలిస్తే రూపాయి క్షీణిస్తోంది. ప్రస్తుతం డాలర్‌కు భారత కరెన్సీ విలువ 95 రూపాయలుగా ఉంది. ఈ నేపథ్యంలో దేశ విదేశీ మారక ద్రవ్య ఆస్తులను పరిరక్షించేందుకు భారతదేశపు బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించిందన్న ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం కేంద్రాన్ని ప్రశ్నించారు. తాజాగా ఇరాన్ యుద్ధం వల్ల కలిగే పరిణామాల నుండి విదేశీ మారక ద్రవ్య ఆస్తులను కాపాడుకోవడానికి రిజర్వు బ్యాంకు తన బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించి ఉండవచ్చని ఒక వార్తాకథనం వచ్చింది. ఈ కథనంపై కేజ్రీవాల్ స్పందించారు. మన దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టతనివ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'ఈ వార్త నిజమేనా? దేశపు బంగారాన్ని అమ్ముతున్నారా? ప్రభుత్వం అంతగా దివాళా తీసిందా? గత 76 ఏళ్లలో, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ దేశపు బంగారాన్ని ఎప్పుడూ అమ్మలేదు. ఇప్పుడు అమ్మింది అంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని అర్థమా? ప్రభుత్వం మాకు ఎందుకు ఏమీ చెప్పడం లేదు? దేశ పరిస్థితి ఏమిటి?' అని కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏదన్నా సందర్భం వచ్చినప్పుడు మోడీజీ తన బ్యాగ్ సర్దుకుని వెళ్ళిపోతానని చెబుతుంటారు. కానీ మనం ఇక్కడే ఉండాలి, ఈ దేశంలోనే జీవించాలి అని కేజ్రీవాల్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన మోనిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం, విస్తృత ఆర్థిక పరిస్థితులపై చర్చ జరగనుంది. జూన్ 5వ తేదీన ఆర్‌బిఐ గవర్నర్ విధాన నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

## పెత్తనం చేస్తామంటే ఊరుకోం : పవన్ వ్యాఖ్యలపై కెటిఆర్



తెలంగాణ : 'నటుడిగా అభిమానిస్తాం.. సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం కానీ.. మా రాజకీయాల్లో పెత్తనం చేస్తామంటే ఊరుకోం– అని కెటిఆర్ హెచ్చరించారు. తెలంగాణపై ఎపి డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. దేశభక్తి, పోరాటాల గురించి తాము పవన్ కల్యాణ్ దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ ఓజీ కెసిఆర్ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కెటిఆర్ మాట్లాడుతూ మీడియావారు వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని తెలిపారు. జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేది ఏముందని అన్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి తో కలిసి తెలంగాణలో పవన్ పోటీ చేశారని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను ఎవరూ అడ్డుకోలేదని.. ప్రజలే అడ్డుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం ఉగ్రవాదం కంటే ప్రమాదమని పవన్ కళ్యాణ్ అంటున్నారని... మరి మద్రాస్ నుంచి ఆంధ్ర వేరుపడాలని పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆత్మబలిదానం చేసుకున్నారు కదా అది కూడా ప్రాంతీయ వాదం అంటారా ? అని ప్రశ్నించారు. ప్రాంతీయ వాదం అంటే తెలంగాణకి రావాల్సిన పెట్టుబడులు గుజరాత్‌లో పెట్టుకున్నారు.. మరి జాతీయవాదం ముసుగులో చేస్తున్న ఆర్థిక ప్రాంతీయ వాదం కరెక్టేనా ? అని నిలదీశారు. ప్రధాని మోడి కేవలం గుజరాత్‌కు పిఎంగా వ్యవహరించడం కరెక్టేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదని గతంలో పవన్ కల్యాణ్ అన్నారని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌కు వచ్చి సభ పెడతానంటే ఎలా ? అని ప్రశ్నించారు. దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ తమకు నేర్పించాల్సిన అవసరం లేదని అన్నారు. తెలంగాణ భూమిపుత్రుల జాగీరే అని స్పష్టం చేశారు. 'నటుడిగా అభిమానిస్తాం.. సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం కానీ.. మా రాజకీయాల్లో పెత్తనం చేస్తామంటే ఊరుకోం– అని కెటిఆర్ హెచ్చరించారు. మొన్ననే అంత కష్టపడి విడిపోయాం కదా.. మళ్లీ మీ పెత్తనం ఎందుకు అని నిలదీశారు.

# లెక్కల్లో దాగుడుమూతలు




గణాంకాలపై ఎందరికెన్ని ఫిర్యాదులున్నా, ఎవరెంత వేళాకోళం చేసినా ప్రభుత్వ విధానాల రూపకల్పనకూ, అమల్లోవున్న విధానాల దిద్దుబాటుకూ అవే ఆధారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ మూడు రోజుల క్రితం విడుదల చేసిన జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్) చూస్తే మన దేశం ఏయే రంగాల్లో మెరుగుపడింది, ఇంకెన్ని రంగాల్లో సవరించుకోవాల్సిన అవసరముంది అనే విషయాలు తెలుస్తాయి. 1992--93లో విడుదల చేసిన తొలి సర్వేనుంచీ చూస్తే తాజాగా విడుదలైన సర్వే ఆరోది. దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో నిర్వహించిన ఈ సర్వే మాతా--శిశు ఆరోగ్యం, బాలల పౌష్టికాహారం, ఆరోగ్య బీమా వగైరాల్లో మన దేశం ముందడుగు వేసిందని చాటుతోంది. ఇది సమగ్రమైనదనీ, అత్యుత్తమ నాణ్యతతో కూడిన గణాంకాలు రాబట్టడానికి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నామనీ ఆ నివేదిక వివరిస్తోంది. 2030 నాటికి ప్రపంచ దేశాలన్నీ సాధించి తీరాల్సిన వాటిగా ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ఎంత చేరువలో ఉన్నాం... ఎంత దూరంలో ఉన్నాం అనేది తెలుసుకోవటం, తగువిధంగా సవరించుకోవటం ఈ గణాంకాల ఉద్దేశం. గత నివేదికతో పోలిస్తే ఆసుపత్రుల్లో శిశు జననాల శాతం పెరిగిందనీ(88.6 శాతం నుంచి 90.6 శాతానికి), ప్రసవానికి ముందు ఆరోగ్య పరిరక్షణ 95.9 శాతానికి చేరుకుందనీ, సంతాన సాఫల్యత రేటు స్థిరంగా 2.0 దగ్గరుందనీ, పౌష్టికాహారలోపం తగ్గిందనీ, ఏడాది--రెండేళ్లమధ్య వయసుండే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల శాతం 87.1 శాతానికి చేరుకుందనీ నివేదిక వివరిస్తోంది. అసలు తొలి ఎన్ఎఫ్‌హెచ్ఎస్ నివేదికకూ, తాజా నివేదికకూ చూస్తే స్పష్టమైన పురోగతి కనిపిస్తుంది. అప్పట్లో కేవలం 40 శాతం ప్రసవాలు మాత్రమే ఆసుపత్రుల్లో జరిగేవి. అవి ఇప్పుడు 90 శాతానికి పెరగటం చిన్న విషయమేం కాదు. అయితే గణాంకాలు ఏం చెబుతున్నాయన్నది కాదు... ఏం చెప్పటం లేదన్నది ముఖ్యమని నిపుణులంటారు. ఆ కోణంలో ఎన్ఎఫ్‌హెచ్ఎస్ నివేదిక నిరాశపరుస్తుంది. గత నివేదికకూ, ఇప్పటికీ చూసినా ఎన్నో అంశాల దాటవేత తెలుస్తుంది. గత నివేదికకు మొత్తం 131 సూచీలుంటే ఇప్పుడవి 101కి తగ్గాయి. అంటే అనేక అంశాలను ఈ సర్వే పూర్తిగా విస్మరించిందన్నమాట! శిశువులు, పిల్లల మరణాల రేటైనా, కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలైనా, హెచ్ఐవిపై అవగాహన కల్పించటమైనా ఇందులో కనబడవు. అవి సర్వే చేయదగ్గ అంశాలు కాదనిపించటంలోని సహేతుకత ఏమిటో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖకే తెలియాలి. ఒకవేళ వేరే గణాంకాల కోసం విడిగా సర్వే చేసివుంటే ఆ సంగతి చెప్పాలి. 2015--16 సంవత్సరంలో విడుదలైన నాలుగో నివేదికలో వంటగ్యాస్ వినియోగం 43.8 శాతం మేర ఉంటే ఆ తదుపరి సర్వే నాటికి అది 58.6 శాతానికి పెరిగిందని వెల్లడైంది. అటు తర్వాత కేంద్రం కోట్ల సంఖ్యలో అదనపు కనెక్షన్లు మంజూరు చేసింది. దాని ప్రభావం ఎలా ఉందో చూద్దామంటే ఇప్పుడది మాయం! స్వచ్ఛ భారత్ అభియాన్ కింద మరుగుదొడ్ల నిర్మాణాల సంఖ్య 10 కోట్లకు చేరుకుందని 2019లో ప్రకటించి, దాన్ని కీలకమైన ఘట్టంగా చెప్పారు. తీరా తాజా నివేదిక ప్రస్తుత స్థితి ఎలా వుందో, అటుతర్వాత మెరుగుపడిందో లేదో చెప్పకుంటే ఎలా? ఇక పిల్లల్లో, మహిళల్లో రక్తహీనత ఎలా వుందన్న ప్రశ్న కూడా ఎగిరిపోయింది. గత సర్వేలో ఈ అంశానికి సంబంధించి ఏడు సూచీలున్నాయి. అయితే ఈ నివేదికలో నేరుగా నగదు బదిలీ, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక లావాదేవీలు వగైరా అంశాలున్నాయి. మంచిదే. అంత మాత్రాన ఇతర సూచీలు తొలగించటం సరికాదు. మనం చెప్పుకోవటానికైతే జీడీపీపరంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఆరో స్థానంలో ఉన్నాం. కానీ మౌలికంగా మనది అల్పాదాయ వర్గాలు అధికంగా ఉండే దేశం. సంపద పంపిణీ రీత్యాచూస్తే జనాభాలో కేవలం 10 శాతంమంది దగ్గర దాదాపు 65 శాతం సంపద ఉండగా, వీరిలో కేవలం 1 శాతంమంది చేతుల్లో 40 శాతం సంపద ఉంది. అట్టడుగు 50 శాతం జనాభా చేతిలో కేవలం 6.4 శాతంమేర మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో పాలనాపరమైన జోక్యాలతోనే నిరుపేద వర్గాలకు వివిధ అంశాల్లో సాయం అందించటం సాధ్యమవుతుంది. ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు అందుకోవాలంటే మన వర్తమాన స్థితిగతుల అధ్యయనం తప్పనిసరి. దాన్ని విస్మరించటం తెలివైన పనికాదు.

# సర్‌పై గుబులు



మన రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్–సర్) ఈ నెల 5 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో పూర్తవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) షెడ్యూలు ప్రకటించగా ఇక్కడి అధికార యంత్రాంగం అందుకు సమాయత్తమవుతోంది. వివాదాస్పద 'సర్'ను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది ఇసినే అయినా వెనకుండి నడిపిస్తున్నది కేంద్రంలోని మోడీ ప్రభుత్వమన్నది బహిరంగ రహస్యం. కాగా రాష్ట్రంలోని అధికార కూటమికి నేతృత్వం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ, ప్రధాన ప్రతిపక్షం వైసిపి అధినేతలు చంద్రబాబు, జగన్.. ఇద్దరూ 'సర్' ఎక్కడ తమ కొంప ముంచుతుందోనని ఒక వైపు భయపడుతూనే 'సర్'ను తీసుకొచ్చిన ఇ.సి.ని, సదరు రాజ్యాంగబద్ధ సంస్థను ప్రభావితం చేస్తున్న బిజెపిని, ప్రధాని మోడీని, ఆయన ప్రభుత్వాన్ని పల్లెత్తి మాట్లాడకపోవడం ఆ రెండు పార్టీల రాజకీయ అవకాశవాదాన్ని తెలుపుతుంది. అధికార కూటమిలోని భాగస్వామ్యపార్టీ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ వివాదాస్పద 'సర్'ను ప్రశ్నించలేదు. కాని ఆ పక్రియపై అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. టిడిపి నిర్వహించిన 'మహానాడు'లో 'సర్'పై జాగ్రత్తగా ఉండాలని పార్టీ శ్రేణులను చంద్రబాబు హెచ్చరించారు. మంగళవారం తమ పార్టీ ఎంఎల్ఎలతో 'సర్'పైనే ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. సరిగ్గా టిడిపి 'మహానాడు' రోజునే జగన్ తమ పార్టీ నేతలతో నడిపిన సమావేశంలో ప్రధానంగా 'సర్'పైనే ఎక్కుపెట్టారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు అక్కడి ప్రభుత్వాల ఓటమి, వ్యక్తిగతంగా ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రుల పరాజయాలను గణాంకాలతో విశదీకరించారు. జగన్ ఇంకో అడుగు ముందుకేసి కేవలం ఉద్దేశపూర్వక ఓట్ల తొలగింపులే కాదు చేర్పింపులు కూడా డేంజరేనంటున్నారు. చంద్రబాబు, జగన్.. ఇద్దరూ 'సర్'పై గుబులుగా ఉన్నారని వారి వ్యాఖ్యలతో అర్థమవుతుంది. ఇ.సి. 'సర్'ను చివరిగా వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో 2002లో చేపట్టింది. అయితే అప్పటికి ఇప్పటికీ 'సర్'కు ఇ.సి. ప్రవేశపెట్టిన నిబంధనలు, ఓటు హక్కు కోసం పౌరులను చూపించమంటున్న కొన్ని పత్రాలే సమస్య. పౌరులు తాము ఓటర్లుగా జాబితాలో కొనసాగాలన్నా, కొత్తగా చేరాలన్నా పౌరసత్వం నిరూపించుకోవాలన్న షరతు రాజ్యాంగ విరుద్ధమైనది. ఇది సార్వత్రిక ఓటు హక్కును దెబ్బతీస్తుంది. 'సర్'ను చేపట్టిన పలు రాష్ట్రాలలో చిన్న కారణాలతో ఓటు తొలగించబడిన, అనుమానాస్పద జాబితాలో చేర్చి ఓటు నిరాకరించబడిన వారు లక్షలాదిగా ఉన్నారు. వీరందరూ వారి ఓటు హక్కును కోల్పోయారు. పశ్చిమబెంగాల్‌లో 91 లక్షల ఓట్లు తొలగించారు. న్యాయస్థానం ద్వారా 27 లక్షల ఓట్లకు పరిష్కారం లభించినా వారు ఓటు వేయలేకపోయారు. తొలగించిన 91 లక్షల ఓట్లనూ ప్రత్యేకంగా పరిశీలించాలంటే కనీసం నాలుగైదేళ్లయినా పడుతుందని ప్రత్యేక ట్రిబ్యునల్ జడ్జి వెల్లడించారంటే పరిస్థితి ఎంత లోపభూయిష్టమో తెలుస్తుంది. 'సర్' ప్రక్రియలో ఓట్లు కోల్పోయిన వారికి బీహార్, బెంగాల్‌లలో రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు కూడా నిలిపివేయడం దారుణం. ఈ ప్రమాదాన్ని గుర్తెరగాలి. ఓట్లు కోల్పోయిన వారిలో అత్యధికంగా బలహీనులు, వలసదారులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, సమాజంలో ఇతర వెనకబడిన తరగతులే ఎక్కువ. మోడీ ప్రభుత్వం 'సర్' ద్వారా దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించిన జాతీయ పౌర పట్టిక (ఎన్‌సిఆర్)ను పరోక్షంగా ప్రవేశపెట్టేందుకు కుట్రలు పన్నింది. ఆ కొనసాగింపుగా పార్లమెంట్‌లో సి.ఎ.ఎ. బిల్లుకు టిడిపి, వైసిపి పోటీపడి మద్దతిచ్చాయి.

ఒక్క సి.ఎ.ఎ. బిల్లే కాదు కేంద్రం తీసుకొచ్చే ప్రతి బిల్లుకూ టిడిపి, వైసిపి, జనసేన ఓటేసి గెలిపించి బిజెపిని, మోడీని మెప్పిస్తున్నాయి. 'సర్' నిజస్వరూపాన్ని వామపక్షాలు మాత్రమే బయటపెట్టి ఎండగట్టాయి. ఇ.సి. వద్ద జరిగిన సమావేశంలో నిజాయితీగా, పారదర్శకంగా 'సర్' నిర్వహించాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు పోకూడదని డిమాండ్ చేశాయి. 'సర్'తో జాగ్రత్తని తమ శ్రేణులను అప్రమత్తం చేస్తున్న టిడిపి, వైసిపి తమ రాజకీయ లాభనష్టాలను బేరీజు వేసుకుంటున్నాయి తప్ప ఆ ప్రక్రియను తమ విద్వేష రాజకీయాలకు వాడుకుంటున్న బిజెపి, మోడీ పట్ల ప్రభు భక్తి ప్రదర్శించడం వంచనే కాగలదు. పాలకవర్గ పార్టీల విన్యాసాలెలా ఉన్నా ప్రజలు అప్రమత్తం కావాలి.

# సంపన్నులకు రాయితీలు!



సామాన్యులకు డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరల్ని పెంచుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం విమాన ఇంధన ధరను అమాంతం తగ్గించడాన్ని బట్టి దాని స్వభావం తేటతెల్లమవుతోంది. సామాన్యుల పట్ల కక్షపూరితంగానూ, సంపన్నులకు వరాల మూట కట్టబెట్టడం దాని నైజమని ఇట్టే బోధపడుతుంది. మే 15 నుంచి 10 రోజుల వ్యవధిలోనే సాధారణ ప్రజానీకం వినియోగించే పెట్రోలు, డీజిల్‌పై నాలుగుసార్లు భారాలు వేసిన మోడీ ప్రభుత్వం, తాజాగా వాణిజ్య సిలిండర్‌పై మరో 42 రూపాయలు వడ్డించింది. పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో సిఎన్ జి వాహనాలను నడిపే ఆటో, క్యాబ్ యజమానులు, వినియోగదారులపైనా ఇటీవల కిలోపై 2 రూపాయలు వడ్డించింది. మరోవైపు విమాన ఇంధనం (ఎటిఎఫ్) ధరలను గతంలో ఎన్నడూ లేనివిధంగా 27 శాతం తగ్గించింది. విజయవాడలో ప్రస్తుతం పెట్రోల్ ధర రూ.117.78, డీజిల్ ధర రూ.105.45గా ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ విమానాలకు సరఫరా చేస్తున్న ఎటిఎఫ్ (కిలో లీటరు రూ.1,04,927) లీటరు రూ.104.92గా ఉంది. ఇందులో అంతర్జాతీయ విమానాల కోసం 27 శాతానికి తాజాగా కోత పెట్టింది. పశ్చిమాసియా సంక్షోభంతో ముడిచమురు ధర పెరగడం వల్ల విమానయాన సంస్థలు ఇంధన భారాలు మోయలేక ఇబ్బంది పడిపోతుండటం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర పెద్దల ఉవాచ. అంటే మన రైతులు ట్రాక్టర్లలో వినియోగించే, నిత్యావసర సరుకుల రవాణాకు లారీల్లో వినియోగించే డీజిల్ కంటే దాదాపు 28 రూపాయలు తక్కువ ధరకు విమానయాన సంస్థలు ఎటిఎఫ్‌ను పొందగలుగుతున్నాయన్న మాట! ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పొలాల్లో శ్రమిస్తూ... అన్నం పెడుతున్న రైతన్నపై ఏ మాత్రం కనికరం లేకుండా గత నెలలో భారాలు మోపేసిన కేంద్రం సంపన్నుల ఆకాశ యానానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వారి వర్గ ప్రాధాన్యతకు అద్దం పట్టేదే. ఇప్పటికే సంక్షోభంలో కూరుకుపోతున్న చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఎకరాకు మూడు వేల రూపాయల కంటే అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం గోరుచుట్టుపై రోకలి పోటే. డీజిల్ ధర పెంపుతో ఆటోలు, ట్యాక్సీలు, లారీలు నడుపుకుని బతికేవారు, వాటిలో పనిచేసేవారూ, గిగ్‌వర్కర్లు మరిన్ని కష్టాల పాలవడం కేంద్రం వైఫల్యమే. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పుడల్లా ప్రజలపై భారాలు వేయడం, తగ్గినప్పుడు ఎక్సైజ్ డ్యూటీలు, సర్ ఛార్జీలు పెంచేసి ఆ మిగులును తన ఖాతాలో వేసుకోవడం మోడీ సర్కారుకు పరిపాటిగా మారింది. వంట గ్యాస్ ధరలను సైతం అడ్డూఅదుపూ లేకుండా పెంచేయడం, కమర్షియల్ గ్యాస్ ధరను అమాంతం రూ.995 పెంచేశాక, ఇప్పుడు మరో 42 రూపాయలు పెంచడం సామాన్యులతోపాటు హోటల్ రంగాన్ని ప్రమాదంలోకి నెట్టేసింది. బయట కొనుక్కోలేక అర్ధాకలితో అలమటించే అసంఘటిత కార్మికులు, చిరుద్యోగులు, నిరుద్యోగుల సంఖ్యను పెంచే విధానాన్ని అనుసరించడమే మోడీ పొదుపు సూత్రాల లోగుట్టు. పెట్రో ధరలు పెరిగితే మిగతా వస్తువులన్నింటి ధరలూ పెరుగుతాయి. ప్రజల కొనుగోలు శక్తి ఆ మేరకు పెరగనందున వినియోగం తగ్గిపోతుంది. గొలుసుకట్టు ప్రభావం ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి వెళ్తుంది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం ఇంకా తీవ్రతరమవుతుంది. నిరుద్యోగం, పేదరికానికి కారణమవుతున్న ఈ విధానాలను విడనాడి, సామాన్యుడి పక్షాన ఆలోచించగలగడమే ఈ పరిణామాలకు విరుగుడు. ఆ దిశగా అడుగులు వేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడం ప్రధానం. అందుకు ఐక్య ప్రజాపోరాటాలే మార్గం.

# ఏఐ సామ్రాజ్యంపై భారత్‌కు హక్కు దక్కేనా?




ప్రస్తుత కాలంలో ఉత్పాదకతను శాసించే అతిపెద్ద శక్తిగా కృత్రిమ మేధ, ముఖ్యంగా జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ అవతరించాయి. వేగవంతమైన కోడింగ్, ఆటోమేటెడ్ కస్టమర్ సర్వీస్, తగ్గుతున్న నిర్వహణ వ్యయాలు, చురుకైన నిర్ణయాధికారం.. ఇవన్నీ ఏఐ కల్పిస్తున్న వ్యాపార అవకాశాలు. భారతీయ పరిశ్రమల్లో ఉత్పాదకతను భారీగా పెంచేందుకు ఏఐ మెరుగ్గా పనిచేస్తుందనడంలో సందేహం లేదు. అయితే, ఇక్కడ కీలకమైన ప్రశ్న ఏఐ విలువను సృష్టిస్తుందా లేదా అనేది కాదు.. దాని ద్వారా సృష్టించిన సంపద, నియంత్రణ అంతిమంగా ఎవరి చేతుల్లోకి వెళ్తుంది? అనేది ఇప్పుడు ప్రశ్న.

### తెర వెనుక అసలు కథ

చాట్‌బాట్‌లు, కో-పైలట్లు, ఎంటర్‌ప్రైజ్ ఏజెంట్లు, రిట్రీవల్-ఆగ్మెంటెడ్ సిస్టమ్స్ (ఆర్‌ఏజీ) వంటి మనం చూసే పైపై అప్లికేషన్ల వెనుక ఉన్న అసలు శక్తి లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం). ట్రాన్స్‌ఫార్మర్ ఆర్కిటెక్చర్ల ద్వారా భారీ డేటాను విశ్లేషించి తదుపరి స్థితిని అంచనా వేస్తూ ఇవి సమాధానాలను ఇస్తాయి. కానీ, ఈ మొత్తం వ్యవస్థకు పునాది అయిన ఫౌండేషన్ మోడల్స్ నేడు ప్రపంచ టెక్ దిగ్గజాలైన ఓపెన్‌ఏఐ, గూగుల్, ఆంత్రోపిక్, మెటా, కొన్ని చైనీస్ కంపెనీల గుత్తాధిపత్యంలో ఉన్నాయి. మరోవైపు, ఈ మోడల్స్ నిర్వహణకు కావాల్సిన కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అధునాతన జీపీయూ మార్కెట్‌ను ఎన్విడియా శాసిస్తోంది. ఒకరకంగా ఫౌండేషన్ మోడల్స్ ఏఐకి మెదడు వంటివి అయితే, జీపీయూ దానికి ఇంధనం లాంటివి. ఈ రెండు కీలక రంగాలు విదేశీ శక్తుల చేతుల్లోనే ఉండటం భారత్‌కు పెద్ద సవాలుగా మారింది.

### పొంచి ఉన్న ముప్పు

భారతీయ వ్యాపారాలు కస్టమర్ సర్వీస్, హెచ్‌ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్, లీగల్ రివ్యూ, బ్యాక్-ఆఫీస్ కార్యకలాపాల్లో ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటున్నాయి. దీనివల్ల కంపెనీల సామర్థ్యం పెరిగి, ఖర్చులు తగ్గుతాయి. అయితే, దీని వెనుక మరో కోణం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు.

భారత్ తన స్వదేశీ ఉద్యోగాలను ఆటోమేషన్ ద్వారా కోల్పోతూనే ఆ ఏఐ వ్యవస్థలను నడపడానికి విదేశీ ప్లాట్‌ఫామ్‌లకు భారీగా డబ్బు చెల్లించాల్సి వస్తుంది.

భారతీయ కంపెనీల ఉత్పాదకత పెరిగినప్పటికీ లాభాల్లో సింహభాగం విదేశాల్లోని ఫౌండేషన్ మోడల్స్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీపీయూ అధినేతలకే చేరుతుంది.

భారత్ కేవలం ఒక భారీ వినియోగదారు దేశంగా మాత్రమే మిగిలిపోయి కోర్ టెక్నాలజీ నియంత్రణ అంతా విదేశాల పాలయ్యే ప్రమాదం ఉంది.

### భారత్ ఏం చేస్తోంది?

ఈ సవాలును గుర్తించిన భారత్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక అడుగులు వేసింది. సర్వమ్.ఏఐ, భారత్ జన్, జ్ఞాని.ఏఐ.. వంటి స్టార్టప్‌లు స్వదేశీ ఏఐ సామర్థ్యాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు అభినందనీయమే అయినప్పటికీ అమెరికా, చైనాలతో పోలిస్తే భారత్ ఇంకా వెనుకబడే ఉంది. అధునాతన ఫౌండేషన్ మోడల్స్, జీపీయూల లభ్యత, లోతైన ఏఐ రీసెర్చ్ ఎకోసిస్టమ్, భారీ ప్రైవేట్ పెట్టుబడుల పరంగా భారత్ ఇంకా సుదీర్ఘ దూరం ప్రయాణించాల్సి ఉంది.

### భారత్ ముందున్న వ్యూహాత్మక మార్గాలు

భారత్ గ్లోబల్ రేసులో నిలవాలంటే తక్షణమే కింది రంగాలపై దృష్టి పెట్టాలి.

విభాగం చేయాల్సిన మార్పు (సూచనలు మాత్రమే)

భాష, వాయిస్ ఏఐ భారతీయ స్థానిక భాషలు, వాయిస్ ఆధారిత ఏఐల్లో ప్రత్యేక నైపుణ్యం సాధించడం.

కంప్యూట్ మౌలిక వసతులు సరసమైన ధరల్లో దేశీయంగా ఏఐ కంప్యూట్/జీపీయూ సదుపాయాలు అందుబాటులోకి తేవడం.

ఐటీ రంగ పునర్నిర్మాణం భారత్ ఐటీ కంపెనీలు కేవలం మ్యాన్‌పవర్-బేస్డ్ బిల్లింగ్ (గంటల లెక్కన పని) మోడల్స్ నుంచి ఏఐ, ఐపీ లీడ్ (సొంత మేధోసంపత్తి) ప్లాట్‌ఫారమ్‌లుగా మారాలి.

మానవ వనరుల నైపుణ్యం దేశంలోని శ్రామిక శక్తికి పెద్ద ఎత్తున ఏఐ రీస్కిల్లింగ్ ప్రోగ్రాములు నిర్వహించడం.

ఇప్పుడు 'ఏఐ కావాలా వద్దా' అనేదాని గురించి కాకుండా.. భారత్ కేవలం ఏఐని వాడే దేశంగా మిగిలిపోతుందా లేదా ఏఐ సామర్థ్యాలపై యాజమాన్య హక్కులు సాధిస్తుందా? అనేదే అసలైన ప్రశ్న. మోడల్స్, కంప్యూట్, డేటా, ప్లాట్‌ఫారమ్‌లపై స్వదేశీ నియంత్రణ సాధించకపోతే.. ఏఐ భారతదేశానికి ఉత్పాదకత ఇంజిన్‌గా మారవచ్చు, కానీ దాని లాభాలు మాత్రం వేరే ఎవరికో అందుతాయి! ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులు ఇప్పటికైనా మేల్కొని దీర్ఘకాలిక వ్యూహాత్మక పెట్టుబడులతో ముందుకు సాగాల్సిన సమయమిది.

# పాత ఫోన్లకే ఓటు




## కొత్త ఫోన్ కొనుగోలుకు కొంతకాలం బ్రేకు
## పండుగ సీజన్ విక్రయాల్లో 30% వరకు తగ్గే అవకాశం
## ట్రాకిన్ టెక్, టెకార్క్ సర్వేలో ఆసక్తికర అంశాలు

స్మార్ట్‌ఫోన్ల ధరల పెరుగుదల వినియోగదారుల కొనుగోలు నిర్ణయాలపై ప్రభావం చూపుతోంది. ధరలు దిగివచ్చే వరకు సగానికి పైగా మంది కొనుగోలును వాయిదా వేయగా, కొందరు సెకండ్‌హ్యాండ్ ఫోన్ల వైపు మళ్లే అవకాశం ఉందని తాజా అధ్యయనం తెలిపింది. ఈ పరిస్థితి కొనసాగితే పండుగ సీజన్‌లో (జూలై--డిసెంబర్) దేశీయ స్మార్ట్‌ఫోన్ విక్రయాలు 30 శాతం వరకు తగ్గే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. ట్రాకిన్ టెక్, టెకార్క్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం, ఈ ఏడాది ద్వితీయార్థంలో స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లలో 54% డిమాండ్ క్షీణించవచ్చు. దేశవ్యాప్తంగా జూలై నుంచి డిసెంబర్ మధ్య స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలని యోచిస్తున్న 5,958 మంది వినియోగదారులపై ఈ సర్వే నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న వారిలో 48 శాతం మంది ధరలు తగ్గే వరకు కొనుగోలును వాయిదా వేస్తామని, మరో 6 శాతం మంది సెకండ్‌హ్యాండ్ ఫోన్ల వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. ప్రస్తుత ధరల ధోరణి కొనసాగితే ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్ విక్రయాలు 115--120 మిలియన్ యూనిట్లకు పరిమితమయ్యే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. గత ఏడాది ఈ సంఖ్య 136--138 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

### మెమరీ చిప్‌ల ధరలే ప్రధాన కారణం

న్యాండ్ ఫ్లాష్, డీఆర్‌ఏఎం మెమరీ చిప్‌ల గ్లోబల్ ధరలు పెరగడం స్మార్ట్ ఫోన్ల ధరల పెరుగుదలకు ప్రధాన కారణం అని సర్వే పేర్కొంది. స్మార్ట్‌ఫోన్‌లలో స్టోరేజ్, వర్కింగ్ మెమరీ కోసం ఉపయోగించే ఈ చిప్‌ల ఖర్చు పెరగడంతో తయారీ వ్యయాలు అధికమయ్యాయి. ప్రత్యేకించి రూ.20 వేలలోపు ధరల విభాగంలో ఫోన్ల ధరలు సగటున 8--12% వరకు పెరిగాయి. ఈ విభాగంలో మెమరీ చిప్‌ల ఖర్చు మొత్తం తయారీ వ్యయంలో దాదాపు 40% వరకు ఉంటుంది.

### ఊపందుకోనున్న ప్రీ--ఓన్డ్ మార్కెట్

ధరల పెరుగుదల ప్రభావంతో ప్రీ--ఓన్డ్, రీఫర్బిష్డ్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌కు గణనీయమైన ఆదరణ లభించే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. సెకండ్‌హ్యాండ్ ఫోన్ల వైపు మళ్లే 6% మంది వినియోగదారులు అదనంగా 60--70 లక్షల యూనిట్ల డిమాండ్‌ను సృష్టించవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం 23--25 మిలియన్ యూనిట్ల స్థాయిలో ఉన్న ఈ మార్కెట్ ఏడాది 30--32 మిలియన్ యూనిట్లకు పెరగవచ్చని టెకార్క్ వ్యవస్థాపకుడు ఫైసల్ కవూసా తెలిపారు.

### ఫైనాన్స్ సదుపాయమూ సవాళ్లే..

స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లకు ఫైనాన్స్ సదుపాయాలు కూడా కఠినతరమవుతున్నాయని నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లు పెరగకపోయినా గతంలో రుణ చెల్లింపుల్లో డిఫాల్ట్‌లు పెరగడం వల్ల రుణాల మంజూరులో ఆర్థిక సంస్థలు కఠినతర విధానాలు అమలు చేస్తున్నాయి. అసంఘటిత వ్యవస్థీకృత రంగాల్లో పనిచేసే పలువురికి సరైన క్రెడిట్ స్కోర్ లేకపోవడంతో రుణ లభ్యత కష్టమవుతోంది. "భారతీయ వినియోగదారులు మెరుగైన స్మార్ట్‌ఫోన్‌లను కోరుకుంటున్నారు. అయితే అందుబాటు ధర ఉండాలని ఆశిస్తున్నారు. ధరలు మరింత పెరిగితే కొనుగోళ్లు వాయిదా వేయడం, సర్దుకుపోవడం, ఫైనాన్స్ ఆశ్రయించడం, సెకండ్ హ్యాండ్ ఫోన్ల వైపు మళ్లుతున్నారు. వినియోగదారుల గురించి అవగాహన ఉన్న స్థానిక రిటైలర్ల ద్వారా వినూత్న ఫైనాన్సింగ్ విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది" అని ట్రాకిన్ టెక్ వ్యవస్థాపకుడు అరుణ్ ప్రభుదేశాయ్ పేర్కొన్నారు.

### ధరల పెరుగుదలకు 3 ప్రధాన కారణాలు

స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో 2025 జనవరి నుంచి 2026 మే వరకు ధరల పెరుగుదల స్పష్టంగా కనిపించిందని అధ్యయనం పేర్కొంది. కృత్రిమ మేధ (ఏఐ) సంస్థల భారీ పెట్టుబడుల కారణంగా మెమరీ చిప్‌లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఏడాదిలో 5 శాతం మేర బలహీనపడటం, అలాగే ప్రముఖ బ్రాండ్లు లాభదాయకత పెంపుపై దృష్టి సారిస్తూ అధిక సగటు విక్రయ ధరల (ఏఎస్‌పీ) వ్యూహాన్ని అనుసరించడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని అధ్యయం విశ్లేషించింది.

# ఏఐ ఖర్చు తడిసిమోపెడు!

"ఏఐ రాకతో ఉద్యోగాలకు ఎసరు.."

"ప్రతి రంగంలోనూ ఏఐ, రోబోలదే రాజ్యం"

ఇంకో ఏడాదిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉండనే ఉండరు"



కృత్రిమ మేధ.. అదేనండి ఏఐ విషయంలో కొంతకాలంగా మనం తరచూ చూస్తున్న వార్తలు ఇవి. వీటిని నమ్మిన ఒక వర్గం ఏఐ కోర్సుల్లో ఎగబడి చేరేశారు. ఇంకోవర్గం సాఫ్ట్‌వేర్, కంప్యూటర్ సైన్స్‌లను వదిలేసుకున్నారు. కానీ...ఇప్పుడు పరిస్థితి మారిపోతోంది. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఊబర్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలే ఏఐ కంటే మనుషులే మేలంటున్నాయి. ఎందుకిలా? మనుషులు చేసే ఉద్యోగాల్లో కోతలుంటాయా? ఉండవా? సుమారు ఆరు నెలల క్రితం నాటి మాట. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ లక్ష వరకూ ఇంజనీర్ల ఏఐ సబ్‌స్క్రిప్షన్లు నిలిపేసింది. క్లాడ్ ఏఐను వాడొద్దని వారికి స్పష్టం చేసింది. కొంచెం అటు ఇటుగా ఇదే సమయంలో ఊబర్‌కు కూడా ఏఐ షాక్ ఒకటి తగిలింది. ఏడాది పొడవునా ఏఐ పెడదామనుకున్న డబ్బులు కాస్తా నాలుగు నెలల్లోనే ఖాళీ అయిపోయాయి. సెర్చింజిన్ దిగ్గజం గూగుల్ కూడా ఏఐ వాడకం విషయంలో వెనక్కు తగ్గింది. ఈ మూడు కంపెనీల ఉద్దేశం మాత్రం ఒక్కటే.... ఏఐ వాడితే ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి... వీటికంటే ఇంజనీర్లతో పనిచేయించుకోవడమే మేలు అన్న అంచనాకు రావడమే! ఏఐతో ఖర్చులు ఎందుకు పెరుగుతున్నాయి? అన్న ప్రశ్నకు సమాధానం కావాలంటే మనం టోకెన్ ప్రైజింగ్ గురించి తెలుసుకోవాలి. ఏజెంటిక్ ఏఐ వాడకానికి అయ్యే ఖర్చులను టోకెన్‌లలో లెక్కిస్తూంటారు. ఉదాహరణకు మీరు ' Hello, How are you? ' అని ఏజెంటిక్ ఏఐతో మాట కలిపారు అనుకుందాం. దీన్ని ఏఐ ఏక మొత్తంగా ఒక వాక్యంగా అర్థం చేసుకోదు. టోకెన్లుగా విభజిస్తుంది. ' " Hel", " lo", " How", " are", " you" ' లు ఒకొక్కటి ఒక్కో టోకెన్ అవుతుందన్నమాట. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఏదైనా ప్రాంప్ట్ ఇచ్చి కోడ్ రాయమంటే... అందులోని ఒక్కో టోకెన్‌కు నిర్దిష్ట మొత్తంలో డబ్బులు వసూలు చేస్తారు. ఎన్ని ఎక్కువ టోకెన్లు వాడితే అంత ఎక్కువ ఖర్చు అన్నమాట. కోడింగ్ చకచకా జరిగిపోతోంది కాబట్టి ఇంజనీర్లు టోకెన్లు తెగ వాడేస్తూండటంతో వారికిచ్చే జీతాల కంటే టోకెన్ల ఖర్చు ఎక్కువైపోయే పరిస్థితి వచ్చింది. దీంతో కంపెనీలన్నీ ఏఐ వాడకంపై పునరాలోచనలో పడ్డాయి.

### 70 శాతం ఏఐదే.. కానీ...

కోడింగ్ వేగంగా చేయవచ్చునన్న అంచనాతో మైక్రోసాఫ్ట్ చాలాకాలం క్రితమే సుమారు లక్ష మంది ఇంజనీర్లకు క్లాడ్ ఏఐ సబ్‌స్క్రిప్షన్లు అందించింది. కానీ ఇంజనీర్లు రోజుకు కొన్ని లక్షల టోకెన్లు వాడేస్తూండటంతో భారం పెరిగిపోయింది. దీంతో ఆరు నెలల క్రితం సబ్‌స్క్రిప్షన్లను క్యాన్సిల్ చేసింది. "ఉద్యోగుల జీతాలు, ఇతర ఖర్చులు కలుపుకుని చూసినా ఏఐ ఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి. ఇది తగ్గితే కానీ ఏఐ విస్తృత వినియోగంలోకి రాదు"అని ఎన్‌విడియా అప్లైడ్ డీప్ లెర్నింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ బ్రయన్ కాటన్‌జరో వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుంది. "సాఫ్ట్‌వేర్ కోడ్‌లో 70 శాతం వరకూ ఏఐ ఆధారంగానే జరుగుతోంది. అయితే దీని వల్ల వినియోగదారుడికి ఏదైనా ప్రయోజనం కలుగుతోందా? లేదా? అన్నది స్పష్టం కాలేదు"అని ఊబర్ సీఓఓ ప్రశాంత్ మహేంద్ర రాజ చెబుతున్నారు. ఇంకోలా చెప్పాలంటే ఏఐపై పెడుతున్న ఖర్చుకు తగ్గ లాభాలు రావడం లేదన్నమాట.

### ఉద్యోగాల కోత మాటేమిటి?

ఏఐ వస్తే చాలా రంగాల్లో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన ప్రస్తుతానికి తగ్గుతోందని చెప్పాలి. ఏఐ వాడకంపై కంపెనీలు పునరాలోచనలో పడటం ఇందుకు కారణం. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంజనీర్లు, అనలిస్టులు, కస్టమర్ సపోర్ట్ సిబ్బంది ఉద్యోగాలు సేఫ్. వీరి స్థానంలో ఏఐ వాడకం చాలా ఖరీదైన వ్యవహారమని కంపెనీలు గుర్తించాలి. ఈ నేపథ్యంలో ఏఐతో కలిసి పనిచేయగల నైపుణ్యం అవసరమవుతుంది. వీటిని కలిగిఉన్న వారికి సమీప భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని అంచనా. ఒకవేళ ఇంకో ఐదు, పదేళ్లలో కంప్యూటింగ్ ఖర్చులు తగ్గితే కోడింగ్, డాక్యుమెంటేషన్ వంటివి ఏఐలు చేస్తాయి కానీ.. వాటిపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తమ్మీద చూస్తే... ఏఐతో మన ఉద్యోగాలకు వచ్చిన ముప్పేమీ లేదు. ఉత్పాదకతను పెంచడంలో మాత్రం ఏఐ సహకారం అవసరమవుతుంది. దీర్ఘకాలంలో ఏమవుతుందన్నది మాత్రం కాలమే చెప్పాలి!!

# రోజువారీ జీవితంలో చాలా మంది చేసే చిన్న చిన్న పొరపాట్లు ఇవే.. వీటిని చేయకూడదు..



రోజువారీ జీవితంలో చేసే కొన్ని చిన్న అలవాట్లు పెద్దగా హానికరంగా అనిపించకపోవచ్చు. అయితే వాటిని నిరంతరం కొనసాగించడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుంది. మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం నుంచి మొబైల్ చూస్తూ టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చోవడం వరకు, సాధారణంగా కనిపించే కొన్ని అలవాట్లు దీర్ఘకాలంలో వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం చాలా మందికి సాధారణ అలవాటే. అయితే ఇలా చేయడం వల్ల మూత్రాశయంలో బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దీని ఫలితంగా మూత్రనాళ సంక్రమణలు (యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు) వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అప్పుడప్పుడు ఇలా చేయడం పెద్ద సమస్య కాకపోయినా, తరచూ అలవాటుగా మారితే ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. నిద్రపోతున్నప్పుడు నోరు తెరిచి శ్వాస తీసుకోవడం కూడా మరో సమస్యాత్మక అలవాటు. దీనివల్ల నోరు పొడిబారడం, నిద్ర నాణ్యత తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా గురక పెరగడం ద్వారా రక్తపోటు వంటి సమస్యలతో కూడా సంబంధం ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### టాయిలెట్‌లో ఎక్కువ సేపు గడపడం..

వంగి కూర్చోవడం లేదా సరైన భంగిమ లేకుండా ఎక్కువసేపు పని చేయడం వెన్నెముక, మెడపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. దీని వల్ల కండరాల బిగుతు, నొప్పులు, కీళ్ల సమస్యలు వంటి ఇబ్బందులు క్రమంగా పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు పనిచేసే వారు తమ కూర్చునే విధానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ ఎక్కువసేపు టాయిలెట్‌లో గడపడం వల్ల ఆ ప్రాంతంలోని రక్తనాళాలపై ఒత్తిడి పెరిగి మూలవ్యాధి (హెమరాయిడ్స్) సమస్య వచ్చే అవకాశం ఉంటుంది.

### తరచూ ముఖాన్ని చేతుల్తో తాకడం..

తరచూ ముఖాన్ని చేతులతో తాకడం కూడా అనారోగ్యకరమైన అలవాట్లలో ఒకటి. రోజంతా వివిధ వస్తువులను తాకడం వల్ల చేతులపై పేరుకుపోయే బ్యాక్టీరియా, క్రిములు ముఖానికి చేరి చర్మ సమస్యలు, మొటిమలు లేదా ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. చాలా వేగంగా ఆహారం తినడం వల్ల మెదడుకు కడుపు నిండిన సంకేతం అందేందుకు తగిన సమయం దొరకదు. ఫలితంగా అవసరానికి మించి తినే అవకాశం ఉంటుంది. ఇది కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలకు దారితీస్తుంది.

### ఇలా చేస్తే ఇన్ఫెక్షన్లు వస్తాయి..

వేళ్ల చుట్టూ ఉండే చర్మాన్ని పదేపదే గిల్లడం లేదా కొరకడం కూడా చాలామందిలో కనిపించే అలవాటు. దీని వల్ల చర్మంపై చిన్న గాయాలు ఏర్పడి వాటి ద్వారా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. అలాగే తరచూ చాలా వేడి నీటితో స్నానం చేయడం కూడా చర్మ ఆరోగ్యానికి అనుకూలం కాదు. వేడి నీరు చర్మంలోని సహజ నూనెలను తొలగించి చర్మం పొడిబారడానికి, చికాకు కలగడానికి కారణమవుతుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పెద్ద మార్పుల కంటే చిన్న అలవాట్ల సవరణలు కూడా ఎంతో ప్రభావవంతంగా ఉంటాయి. రోజువారీ జీవితంలో ఈ అలవాట్లను గుర్తించి అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

# వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే సోంపు గింజల పానీయం ఇది.. ఎలా తయారు చేయాలి, ఏమేం లాభాలు కలుగుతాయి..?



వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచే సంప్రదాయ పానీయాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. రోజ్ శర్బత్, ఖస్ శర్బత్, ఆమ్ పన్నా, బేల్ శర్బత్ వంటి పానీయాలు ఇప్పటికే చాలామందికి సుపరిచితమే. అయితే సోంపుతో తయారుచేసే సోంపు శర్బత్ కూడా వేసవిలో శరీరానికి చల్లదనాన్ని అందించే అద్భుతమైన పానీయం. సువాసనతోపాటు జీర్ణక్రియకు మేలు చేసే ఈ శర్బత్ ను తక్కువ పదార్థాలతో ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇంట్లోనే సులభంగా సోంపు శర్బత్ ను ఎలా తయారు చేసుకోవాలి.. అలాగే దీనిని తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న వివరాలను న్యూట్రిషనిస్టులు తెలియజేస్తున్నారు.

### వేడిని తగ్గించడంతోపాటు అనేక లాభాలు..

సోంపు శర్బత్‌ను ప్రధానంగా సోంపు గింజలు, మసాలా దినుసులు, తీపి పదార్థం, చల్లటి నీటితో తయారు చేస్తారు. దీనికి అదనంగా సబ్జా గింజలను కలపడం వల్ల రుచి మరింత పెరగడంతోపాటు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. వేడి రోజుల్లో దాహాన్ని తీర్చే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఇది ఉపయోగపడుతుంది. సోంపు శర్బత్‌లో ఉండే సోంపు గింజలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. అలాగే నోటి దుర్వాసనను తగ్గించడంలో కూడా సహకరిస్తాయి. శరీరానికి తగినంత హైడ్రేషన్ అందించడం వల్ల వేసవి కాలంలో అలసటను తగ్గించి తాజాగా ఉండేలా చేస్తుంది.దీవజవత్ఘుస్త్రవం

### తయారీ ఇలా..

ఈ శర్బత్ తయారీకి ముందుగా సబ్జా గింజలను 10 నుంచి 15 నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. అవి బాగా విస్తరించాక పక్కన పెట్టాలి. మరోవైపు సోంపు, నల్ల ఉప్పు, మిరియాలు, యాలకులు, తీపి పదార్థాన్ని కలిపి మెత్తని పొడిలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జల్లించి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవచ్చు. శర్బత్ తయారు చేసేటప్పుడు ఒక గ్లాస్ చల్లటి నీటిలో రెండు టీ స్పూన్ల సోంపు మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. అనంతరం నానబెట్టిన సబ్జా గింజలను జోడించి చల్లగా వడ్డించాలి. అవసరమైతే కొద్దిగా నిమ్మరసం కూడా కలిపి రుచిని మరింత పెంచుకోవచ్చు. సోంపు శర్బత్ ప్రీమిక్స్‌ను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేస్తే రెండు నుంచి మూడు వారాల వరకు తాజాగా ఉంటుంది. తేమ తగలకుండా పొడి చెంచాతో మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవి కాలంలో ఫ్రిజ్‌లో ఉంచితే మరింత కాలం తాజాగా ఉంటుంది.

### వీటిని కూడా కలపవచ్చు..

తీపి కోసం మాంక్ ఫ్రూట్‌కు బదులుగా తేనె, బెల్లం, స్టీవియా లేదా సాధారణ చక్కెరను కూడా ఉపయోగించవచ్చు. బెల్లం ఉపయోగిస్తే ప్రత్యేకమైన రుచి వస్తుంది. తక్కువ కేలరీలు కోరుకునేవారు స్టీవియాను ఎంపిక చేసుకోవచ్చు. వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా తీపి పరిమాణాన్ని సర్దుబాటు చేసుకోవచ్చు. వేసవి ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు, శరీరాన్ని చల్లగా ఉంచేందుకు, జీర్ణక్రియను మెరుగుపరచేందుకు సోంపు శర్బత్ చక్కని ఎంపిక అని చెప్పవచ్చు. తక్కువ సమయంలో తయారయ్యే ఈ సంప్రదాయ పానీయం వేడి రోజుల్లో శరీరానికి తక్షణ సేదను అందిస్తుంది

## రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన పూర్తి సహకారం అందిస్తానని బంగార్రాజు తెలిపారు



నెల్లిమర్ల నియోజకవర్గం జూన్ 03 పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ఉన్న పొగాకు ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఒ నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు.ఈ సందర్భంగా బంగార్రాజు యూనిట్‌లో జరుగుతున్న పొగాకు ప్రాసెసింగ్ విధానాలు, నాణ్యత నియంత్రణ చర్యలు, నిల్వ సౌకర్యాలు, ఎగుమతుల ప్రక్రియ, కార్మికుల పనితీరు తదితర



అంశాలను పరిశీలించి యూనిట్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. పొగాకు సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెట్ పరిస్థితులు, దిగుబడులు, నాణ్యత ప్రమాణాల పెంపు, రైతులకు లభిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైతులకు మెరుగైన ధరలు అందే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, పొగాకు ప్రాసెసింగ్‌లో ఆధునిక సాంకేతికత వినియోగం, ఉత్పత్తుల నాణ్యత పెంపు, అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాల విస్తరణ వంటి అంశాలపై సూచనలు చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రాసెసింగ్ యూనిట్లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి మరియు వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ప్లాంట్ యజమాని మద్ది వెంకటేష్, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల మేనేజర్లు రమేష్, కరుణశ్రీ, మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడిలో టీడీపీ యూనిట్ల సమావేశం ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై ఎమ్మెల్యే వసంత దిశానిర్దేశం



ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి జూన్ 3( విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం యూనిట్ల సమావేశం జరిగింది. క్లస్టర్ 11 పరిధిలోని యూనిట్ 52, 53ల టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సమావేశమయ్యారు.మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి హోదాలో వసంత ఈ





సమావేశంలో పాల్గొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ )పై నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అర్హులైన ఓటర్లందరినీ చేర్పించాలని సూచించారు.18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డూప్లికేట్, మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని క్లస్టర్, యూనిట్ ప్రతినిధులకు సూచించారు. బీఎల్ఏలతో సమన్వయం చేసుకుని పారదర్శకంగా పనిచేయాలని కోరారు.టీడీపీ బలమైన బూత్ కమిటీలే పార్టీకి పునాదులని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడటం ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నేతలకు సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. కార్యకర్తల సలహాలు, సూచనలను ఎమ్మెల్యే వసంత స్వీకరించారు. ఈ సమావేశంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గోల్డ్ మైనింగ్ బాధిత రైతులకు న్యాయం చేస్తాం - జొన్నగిరి పీజీఆర్ఎస్‌లో ఆర్డీవో ఓబులేష్ హామీ




తుగ్గలి జూన్ 03. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జొన్నగిరి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీర్స్ ) కార్యక్రమంలో గోల్డ్ మైనింగ్, ఇతర భూసమస్యల భూములు కోల్పోయిన రైతుల సమస్యలపై ఆర్డీవో ఓబులేష్ స్పందించారు. బాధిత రైతులకు త్వరలోనే న్యాయం చేస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఓబులేష్ మాట్లాడుతూ, గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇతర భూ సమస్యలను రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మీకు అండగా ఉంటారని ఆర్డీవో ఓబులేష్, భరోసా ఇచ్చారు. ఎర్రగుడి, పగిడిరాయి, వాటి మజరా గ్రామాలకు చెందిన పలువురు రైతులు తమ భూ సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రాలు అందజేశారు.గోల్డ్ మైనింగ్ కారణంగా తమ పొలాలు పోయాయని, ఇప్పటివరకు సరైన పరిహారం అందలేదని వారు వాపోయారు. స్పందించిన ఆర్డీవో, రెవెన్యూ సిబ్బందిని వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తప్పకుండా న్యాయం చేస్తామని వారు తెలిపారు. భూముల సర్వే, సరిహద్దుల నిర్ధారణ, పట్టాదారు పాస్‌పుస్తకాల్లో నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో తహసీల్దార్ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, వీఆర్వో కాశి రంగస్వామి,మండల పరిషత్ అధికారులు, పీడీఓలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు తమ భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై అర్జీలు సమర్పించారు. వారి పరిధిలో ఉండే అర్జీలు రాగా, అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు.

## విజయవాడ 1వ డివిజన్‌లో 16ఖ, 77ఖ నూతన బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు






విజయవాడ జూన్ 3విజయవాడ లోని 1వ డివిజన్ ఐఆర్ఆర్–2 ఫ్లైఓవర్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ బంక్ పక్కన ఉన్న బస్టాప్ వద్ద ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా మరో కీలక ముందడుగు పడింది.స్థానిక ప్రజల చిరకాల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి రాజీవ్‌నగర్, కండ్రిక, క్రీస్తురాజుపురం, కాళేశ్వరరావు మార్కెట్, రామవరప్పాడు, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాలకు ప్రయాణించే ప్రజలకు ఎంతో ఉపయోగపడే 16కే, 77కే



నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన బస్సు సర్వీసులకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం "ప్రజా దర్బార్" నిర్వహిస్తూ వచ్చిన ప్రతి అర్జీని అధికారుల సమక్షంలో నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని, షిరిడి సాయినగర్, ప్రశాంత్ కాలనీ, ఎస్ఎల్వీ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో దాదాపు 13 వేల మంది నివసిస్తున్నారని, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు.దేవీనగర్ ట్రెండ్‌సెట్ ప్రాంతం నుంచి నేరుగా రహదారి నిర్మాణం చేపట్టడం ద్వారా బీసెంట్ రోడ్, సింగ్‌నగర్ తదితర ప్రాంతాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణించే అవకాశం కల్పించామని తెలిపారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, రూ.33 కోట్లతో డ్రైనేజీ పనుల ప్రారంభం, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇటీవల స్థానికులతో నిర్వహించిన సమావేశంలో బస్సు సౌకర్యం, స్ట్రీట్ లైట్లు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై వచ్చిన విజ్ఞప్తులను వెంటనే అమలు చేశామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ఆర్టీసీ అధికారులతో చర్చించి ఈ నూతన బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇదే బాధ్యతతో ప్రజాసేవ కొనసాగిస్తామని, ఈ నూతన బస్సు సర్వీసులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి.పి.రంగబాబు, టి. అమ్మాజీ, లక్ష్మీనారాయణ, ఎస్.ఎల్.వి. -2 సాయి, జె. సత్యనారాయణ, బి. రామ్ ప్రసాద్, గొంది వెంకటేశ్వరరావు, కొలన శ్రీనివాసరావు, ఉన్నం వెంకటేశ్వరరావు, మారం రెడ్డి సుబ్బారావు, కొమ్మినేని సురేష్, నాని, పరుచూరి భార్గవ్, దివ్య, సత్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

### ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్‌కు సర్పంచుల ఘన సన్మానం




లోకల్ గైడ్ : షాద్‌నగర్: ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్‌ను వివిధ గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా సర్పంచులు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, చించోడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్‌తో పాటు అన్నారం సర్పంచ్ రామకృష్ణ, కిషన్‌నగర్ సర్పంచ్ నరసింహ, మధులాపూర్ సర్పంచ్ శివారెడ్డి, రాస్మల్లగూడ సర్పంచ్ శివరాములు, వెంకటరెడ్డిపల్లి సర్పంచ్ రమేష్, గంట్లవెల్లి సర్పంచ్ శివకుమార్, చిన్నచిలకమర్రి సర్పంచ్ యాదగిరి, అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉప్పరగడ్డ సర్పంచ్ చందు నాయక్, చిలకమర్రి సర్పంచ్ రవీందర్‌రెడ్డి, చెవులపల్లి సర్పంచ్ జంగయ్య, పుల్చర్లకుంట తండా సర్పంచ్ రాజు నాయక్, వెంకన్నగూడ తండా సర్పంచ్ ఆనంద్, గంట్లవెల్లి తండా మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, రామేశ్వరం సర్పంచ్ సురేష్, ఎలికట్ట సర్పంచ్ బుద్ద నరసింహ, దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్, కొండన్నగూడ సర్పంచ్ సురేష్ గౌడ్, దూసకల్ సర్పంచ్ అంజి, శేరిగూడ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, బుచ్చిగూడ సర్పంచ్ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

( లోకల్ గైడ్ షాద్ నగర్) కొత్తూరు మండలం ఇన్ముల్ నార్వ మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్.ఈరోజు మంగళవారం ఉదయం ఇన్ముల్ నార్వ గ్రామంలో బలవంత్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,వారికి మనోధైర్యం కల్పిస్తూ భగవంతుడు బలవంత్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఇన్ముల్ నార్వ సర్పంచ్ లలితగోపాల్ నాయక్,మాజీ మండల్ అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గోపినాయక్ గ్రామస్థులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

మహిళల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు...

మడికొండలో మహిళల పెట్రోల్ బంక్‌కు

భూమి పూజ చేసిన కలెక్టర్,ఎంపీ, కూడా

ఛైర్మన్,ఎమ్మెల్యే నాగరాజు..

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్03(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లా మడికొండ మహిళా ప్రాంగణంలో ప్రజా పాలన --ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న పెట్రోల్ బంక్‌కు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, అధికారులతో కలిసి గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళల పేరుమీదే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మహిళా సంఘాలకు అధిక మొత్తంలో వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణంపై కొందరు విమర్శలు చేసినప్పటికీ, ప్రభుత్వం మహిళలను కేవలం ప్రయాణికులుగానే కాకుండా ఆర్టీసీ వ్యవస్థలో భాగస్వాములు, యజమానులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందిస్తోందని వివరించారు.మడికొండలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని, మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.మహిళలు విద్యావంతులు, ఆర్థికంగా స్వావలంబులు అయినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు , మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండె వాల్వ్ మార్పిడి

### 65 ఏళ్ల మహిళకు కొత్త జీవితం అందించిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్...వైద్యులు

### సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ పాలగిరి...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్03(లోకల్ గైడ్ న్యూస్):గుండె వైద్యరంగంలో వరంగల్ మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజీ విభాగం వరంగల్ ట్రై-సిటీస్ ప్రాంతంలో తొలి స్వతంత్ర ట్రాన్స్‌కాథెటర్ ఏఆర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టి ఏ వి ఆర్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాంతీయ వైద్య చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించి ఉందని తెలిపారు.తీవ్రమైన ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండెదడ వంటి సమస్యలతో బాధపడుతూ రోజువారీ కార్యకలాపాలు నిర్వహించలేని స్థితిలో ఉన్న 65 ఏళ్ల మహిళను వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్‌లో చేర్చారు. వైద్య పరీక్షల్లో ఆమెకు ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే తీవ్రమైన ఏఆర్టిక్ స్టెనోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ వ్యాధిలో గుండె ప్రధాన వాల్వ్ తీవ్రంగా కుంచించుకుపోవడంతో శరీరానికి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం హార్ట్ టీమ్ అత్యాధునిక టి ఏ వి ఆర్ విధానం ద్వారా చికిత్స చేయాలని నిర్ణయించింది. 23 మిల్లీమీటర్ల ఎం వై వి ఏ ఎల్ ట్రాన్స్‌కాథెటర్ హార్ట్ వాల్వ్‌ను ఉపయోగించి ఈ క్లిష్టమైన ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాం అన్నారు. రోగి వాల్వ్‌లో అధిక కాల్షియం పేరుకుపోవడం, కేవలం 6 మిల్లీమీటర్ల వ్యాసం మాత్రమే ఉన్న రక్తనాళం ద్వారా వాల్వ్‌ను ప్రవేశపెట్టాల్సి రావడం ఈ కేసు మరింత సవాలుగా మార్చిందని అన్నారు.సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ పాలగిరి నేతృత్వంలో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ వాసు పర్యవేక్షణలో డాక్టర్ శ్రవణ్ రాంపెల్లి, డాక్టర్ సంతోష్ మోదాని సహకారం అందించారు.సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ ప్రక్రియ ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా పూర్తయిందని తెలిపారు. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడగా, కేవలం మూడో రోజే పూర్తి ఆరోగ్యంతో ఇంటికి వెళ్లారని తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ షఫీ పాలగిరి మాట్లాడుతూ, "గుండె వాల్వ్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఇకపై హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రపంచ స్థాయి టి ఏ వి ఆర్ వంటి అత్యాధునిక చికిత్సలు ఇప్పుడు వరంగల్‌లోనే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, ఓపెన్ హార్ట్ సర్జరీకి అనుకూలం కాని హై-రిస్క్ రోగులకు ఈ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అని తెలిపారు.టి ఏ వి ఆర్ విధానం ఎందుకు ప్రత్యేకం అంటే సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీలో ఛాతీ ఎముకను తెరిచి శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని అన్నారు. దీంతో రోగి రెండు నుంచి మూడు వారాల వరకు ఆసుపత్రిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. అయితే టి ఏ వి ఆర్ విధానంలో ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా కేవలం క్యాథెటర్ ద్వారా గుండె వాల్వ్‌ను మార్పిడి చేస్తారు. దీనివల్ల శస్త్రచికిత్సకు సంబంధించిన ప్రమాదాలు, నొప్పి, రక్తస్రావం తగ్గడంతో పాటు రోగి చాలా త్వరగా కోలుకుంటారు. సాధారణంగా రెండు నుంచి మూడు రోజుల్లోనే ఇంటికి వెళ్లే అవకాశం ఉండటంతో రోగి తన సాధారణ జీవితంలోకి వేగంగా తిరిగి చేరుకోగలుగుతారు.ఈ విజయవంతమైన చికిత్సతో వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ తెలంగాణలో ప్రముఖ స్ట్రక్చరల్ హార్ట్ కేర్ కేంద్రంగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని వైద్యులు పేర్కొన్నారు.

# నిజామాబాద్ నగర సుందరీకరణకు గణేష్ బిగాల చేసిన కృషి అమోఘం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 3 : కేసీఆర్ హయాంలో నిజామాబాదు నగర సుందరికరణకు అప్పటి ఎమ్మెల్యే బిగాలా గణేష్ గుప్తా చేసిన కృషి అమోఘమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. నగరంలోని ఆర్ ఎన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన బిఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ అవగాహన మరియు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ డిస్కమ్ ను మూడు ముక్కలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కొత్త విధానం వెనుక వేల కోట్ల కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు.ఫ్యాక్టరీలు, కమర్షియల్, గృహ అవసరాల సంబంధించి ఆదాయం వచ్చే డిస్కమ్ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకం వేసిందని విమర్శించారు . ఆదాయం లేని, బిల్లులు రాని రైతు వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ, లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లను కలిపి 'రైతు డిస్కాం'గా మారుస్తున్నారని అన్నారు . గతంలో కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ విభాగాల నుండి వచ్చే ఆదాయంలో నుండి ఏటా ?10 వేల కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ కోసం వాడేవారమని, ఇప్పుడు లాభాలు వచ్చేవి ప్రైవేటుకు ఇచ్చి, కరెంట్ డిపార్ట్‌మెంట్‌పై ఉన్న ?35,000 కోట్ల బాకీని రైతు డిస్కాంపై నెడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల భవిష్యత్తులో రైతులకు ఉచిత కరెంట్ అందకుండా చేసి, వ్యవసాయ రంగాన్ని నిలువునా ముంచేసేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, ఈ వేల కోట్ల కుంభకోణాన్ని ప్రజలందరికీ వివరించి కాంగ్రెస్ గుట్టు రట్టు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.నిజామాబాద్ నగరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని కాంగ్రెస్, బిజెపి పార్టీలు నాశనం చేస్తున్నాయని, ప్రజల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. గతంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న సమయంలో నిజామాబాద్ జిల్లా ప్రజల అవసరాల కోసం మెయిన్ రోడ్డుపై, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ ఆఫీస్ స్థలాన్ని కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం ఎంపిక చేసి ఆనాడు ఆర్టీసీ బోర్డు మీటింగ్‌లో రూ. 20 కోట్ల నిధులతో అత్యాధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రతిపాదనలు కూడా ఆమోదించారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, కోట్ల రూపాయల విలువైన ఆ బస్టాండ్ స్థలాన్ని ప్రజల అవసరాలకు కాకుండా, వారి సొంత కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం, కమర్షియల్ కాంప్లెక్స్ (షాపింగ్ మాల్స్) నిర్మించి కిరాయిల ద్వారా డబ్బులు సంపాదించుకోవడానికి కేటాయించుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడే పవన్ కళ్యాణ్ ఇక్కడ సభల పెడుతా అనడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాధపడి 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్ ఇవాళ మన గడ్డపైకొచ్చి పునర్నిర్మాణం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.సరిగ్గా రాజధానిని, సెక్రటేరియట్‌ను కూడా కట్టుకోలేని వారు మన తెలంగాణకు వచ్చి పునర్నిర్మాణం చేస్తారా అని ప్రశ్నించారు. డిక్షనరీ లో తెలంగాణ పదమే లేదన్న బక్కని నరసింహులు వాఖ్యలపై రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాల వెనుక చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని మోదీ ఉన్నారని, వారందరూ కలిసి ఒక కూటమిగా ఏర్పడి రేవంత్ రెడ్డిని ఏజెంట్‌గా వాడుకుంటూ తెలంగాణపై దండయాత్రకు ప్లాన్ చేస్తున్నారని వేముల సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ 14 ఏళ్లు పోరాటం చేసి, చివరికి ప్రాణాలకు తెగించి సాధించిన తెలంగాణను, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు.అలాంటి తెలంగాణను తెలంగాణ వ్యతిరేక శక్తుల నుండి కాపాడుకోవడానికి కేసీఆర్ గారే ఏకైక శ్రీరామరక్ష అని, బిఆర్ఎస్ బలం పుంజుకుంటేనే రాష్ట్ర ఉనికి కాపాడబడుతుందని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ కబ్జాలు చేయడమే కాంగ్రెస్ నాయకుల పనిగా మారిందని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. నాదర్గుల్ భూములు, వట్టినాగులపల్లి భూముల్లో వందల కోట్ల కుంభకోణాలకు పాల్పడ్డారని, మంచిరేవులలో వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన ?1000 నుండి ?1500 కోట్ల విలువైన 116 ఎకరాల దేవాదాయ భూములను మింగేసేందుకు ప్రోగ్రామ్ పెట్టుకున్నారని ఆరోపించారు. సింగరేణి, విద్యుత్, ఎక్సైజ్ శాఖలతో పాటు సమ్మక్క-సారలమ్మ జాతర టెండర్ల కోసం ముగ్గురు మంత్రులు కొట్టుకునే స్థాయికి దిగజారారని విమర్శించారు. కేసీఆర్ ఫార్మా ఇండస్ట్రీ ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని 14 వేల ఎకరాల భూమిని సేకరిస్తే, నేడు రేవంత్ రెడ్డి ఆ భూములపై పడి 'ఫోర్త్ సిటీ' పేరిట కార్పొరేట్ సంస్థలకు అమ్ముకుంటూ వేల కోట్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరిట ఏకంగా ?1.50 లక్షల కోట్ల ఖర్చు చూపిస్తూ దోపిడీకి ప్లాన్ చేశారని, సుందరీకరణ పేరుతో సేకరించిన 3వేల ఎకరాల భూమిని కూడా గద్దల్లాంటి కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను,కుంబకోణలను అవినీతిని సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ పంపించే ప్రతి పోస్ట్‌ను లైక్, షేర్ చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీని నమ్ముకుని, కేసీఆర్ గారికి, గణేష్ బిగాల కి అండగా నిలిచిన నిజమైన కార్యకర్తలకు ఎమ్మెల్యే వేముల ధన్యవాదాలు తెలియజేశారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నిజామాబాద్ రూపురేఖలను మార్చేశారని పేర్కొన్నారు . 4-లేన్ రోడ్లు, సుందరమైన పార్కులు, అత్యాధునిక స్మశాన వాటికలు, నూతన కలెక్టరేట్, ఐటీ హబ్ మరియు ట్యాంక్ బండ్లను నిర్మించి నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు. నిజామాబాద్‌లో ఒకే టౌన్‌లో 7 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి, పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ఉచిత విద్యను అందించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు.మాధవనగర్ ఆర్వోబీ కి కేంద్రం ?30 కోట్లు ఇస్తే, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ?63 కోట్లు కేటాయించింది. కానీ మొత్తం నిధులు కేంద్రమే ఇచ్చిందంటూ బీజేపీ అబద్ధపు ప్రచారం చేస్తోంది. బిఆర్ ఎస్ హయాంలో పనులు వేగంగా జరిగితే ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ఉండి ఈ పనులు పూర్తిగా మూలనపడ్డాయి అన్నారు. మహిళలకు ?2500, 4000 పెన్షన్ల పెంపు, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ ల వంటి ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదు. గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా నెలలోనే నిలిపివేశారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్, బీజేపీలు నిజామాబాద్‌కు నయాపైసా పని చేయలేదు అని ఎమ్మెల్యే వేముల విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, కుంభకోణాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ ల పై అక్రమ కేసులు, కమిషన్లతో వేధింపులకు గురిచేస్తోంది అని అన్నారు.గత ఎన్నికల్లో అబద్ధాలు నమ్మి మోసపోయామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. పార్టీ శ్రేణులు దేనికీ భయపడాల్సిన అవసరం లేదు, నాయకత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది అని కార్యకర్తలకు భరోసా నిచ్చారు వేముల.చివరగా తెలంగాణ ప్రజలు అమాయకులు కారని, ఎవరు ఇంటోడో, ఎవరు బయటోడో వారికి బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2018 ఎన్నికల్లో చంద్రబాబు,2023 ఎన్నికల్లో మరియు మున్సిపల్ ఎన్నికల్లోనూ పవన్ కళ్యాణ్ పోటీ చేసి ఏం చేశారని ఎద్దేవా చేశారు. బిఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి వార్డులో విజయవంతం చేయాలని కోరారు. అలాగే 'సర్' (ూ×=) ప్రోగ్రాం ద్వారా అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చూసుకోవాలని, ప్రతిపక్షాల ఓట్లను తొలగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తాయని బిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను అడ్డుకోవాలని వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, జాజాల సురేందర్, నియోజకవర్గ ఇంచార్జ్ రవీందర్ సింగ్, మాజీ మేయర్ నీతు కిరణ్, నూడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సిర్ప రాజు, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్ ఠాకూర్, నవీద్ ఇక్బల్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\